తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
3 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 306
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయిన రైతులు

- రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- 2లక్షల రుణమాఫీ ఏమయ్యిందో చెప్పాలి
- కరీంనగర్ రైతుదీక్షలో ఎంపి బండి సంజయ్



తరంగాలు-కరీంనగర్,

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ లో ఆయన రైతు దీక్ష చేపట్టారు. వంద రోజుల్లో రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తానన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని, పంట నష్టపోయిన రైతులకు పరిహారంలో జాప్యమెందుకని నిలదీశారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టడంతో రైతులకు భరోసా ఇచ్చేందుకే 'రైతు దీక్ష' చేపట్టినట్లు చెప్పారు. -మిగతా 2 లో

# పదేళ్ల కెసిఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం



- కెసిఆర్‌కు కరువు ఎప్పుడు వస్తుందో తెలియదా
- వేలాది పుస్తకాలు చదివినా తెలియకపోవడం ఆశ్చర్యమే
- పదేళ్ల తరవాత కెసిఆర్‌కు రైతులు గుర్తుకు వచ్చారా
- చనిపోయిన రైతుల వివరాలు తెలియచేస్తే పరిహారం చెల్లిస్తాం
- ఫ్రస్టేషన్‌లో ఏమి మాట్లాడుతున్నాడో తెలియడం లేదు
- తుక్కుగూడ సభలో జాతీయ మేనిఫెస్టో విడుదల
- ఏర్పాట్లను పరిశీలించిన సిఎం రేవంత్ రెడ్డి

తరంగాలు-రంగారెడ్డి

వేలాది పుస్తకాలు చదివిన పెద్దమనిషి కెసిఆర్‌కు కరువు ఎలా వస్తుందో పుస్తకాల్లో చదవలేదా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అయితే కరువు పేరుతో రైతుల వద్దకు వెళ్లడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. పదేళ్ల తరువాత కేసీఆర్‌కు రైతులు గుర్తుకు వచ్చారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందని అంటున్నారని, కరువు ఎలా వస్తుందో తెలియదా అని అన్నారు. అధికారం కోల్పోయిన ఫ్రస్టేషన్ లో కేసీఆర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పరిస్థితి చూసి సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేసీఆర్ అంటున్నారని .. వర్షాలు ఎప్పుడు పడ్డాయో చెప్పాలన్నారు. వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ కు కరువు ఎప్పుడు వస్తుందో -మిగతా 2 లో



## ఖమ్మం, కరీంనగర్‌లపై వీడని ఉత్కంఠ

ఖమ్మం విషయంలో పెరిగిన పోటీ
కడియం కావ్యకు సీటుతో వరంగ్‌లో మారుతున్న సమీకరణాలు

తరంగాలు-న్యూఢిల్లీ,

వరంగల్ లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కడియం కావ్యకు కేటాయించింది. అయితే ఖమ్మం విషయంలో మాత్రం ఎలాంటి స్పష్టత రావడం లేదు. ఇక్కడ పోటీ ఎక్కువగా ఉండడం కారణంగా చెబుతున్నారు -మిగతా 2 లో

## భూకబ్జా కేసులో కెసిఆర్ అన్న కుమారుడు అరెస్ట్



తరంగాలు-హైదరాబాద్,

అవినీతి, అక్రమాల కేసులు కల్వకుంట్ల కుటుంబంలో అరెస్టులకు దారితీస్తున్నాయి. ఇటీవల ఎమ్మెల్సీ కవిత లిక్కర కేసులు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకరు అరెస్ట్ అయ్యారు. మాజీ సీఎం కేసీఆర్ సోదరుడి కుమారుడు కల్వకుంట్ల తేజేశ్వర్ రావు అలియాస్ కన్న రావును ఆదిభట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను పోలీసులు రిమాండ్ చేయనున్నారు. హై కోర్టులో కన్నారావు బెయిల్ తిరస్కరణకు గురయ్యింది. రెండుసార్లు ముందస్తు బెయిల్ కోసం కన్నా రావు ప్రయత్నం చేశాడు. మన్నెగూడలో 2 ఎకరాల భూమి కబ్జాకు కన్నారావు అండ్ గ్యాంగ్ యత్నించింది. కన్నారావుతో పాటు 38 మందిపై కేసులు నమోదయ్యారు. కన్నారావు కోసం పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. కన్నారావుపై వివిధ సెక్షన్ల సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. ఓ భూఆక్రమణ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కన్నారావు సింగపూర్ పరారైనట్టు కొద్ది రోజుల క్రితం వార్తలొచ్చాయి. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మన్నెగూడ పరిధి సర్వే నంబర్ 32లో ఉన్న 2.15ఎకరాలకు సంబంధించిన భూవివాదంపై ఓఎస్ఆర్ ప్రాజెక్ట్స్ డైరక్టర్ శ్రీనివాస్ ఈ నెల 3న ఆదిభట్ల పోలీసులకు -మిగతా 2 లో

# 400 సీట్లు లక్ష్యం



- విపక్ష పార్టీలకు ఊపిరి సల్పని విధంగా కేసులు
- నిధులు లేక నీరసిస్తున్న కాంగ్రెస్ పార్టీ

తరంగాలు-న్యూఢిల్లీ,

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు బిజీగా ఉన్నాయి. అధికారం కోసం ఎన్డీయే, ఇండియా కూటమి పోటీపడుతున్నాయి. వరుసగా మూడోసారి విజయం సాధించి.. హ్యాట్రిక్ కొట్టే లక్ష్యంతో బీజేపీ దూసుకెళ్తోంది. అడ్డుగా ఉన్న విపక్ష పార్టీలను బొక్కలో తోసే ప్రయత్నాలు మరోవైపు చురుకుగా సాగుతున్నాయి. కేజ్రీవాల్‌ను ఇప్పటికే లోపలేశారు. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఊచలు లెక్కించేలా చేశారు. కాంగ్రెస్ మెడలు వంచి ఐటి కేసులతో ముప్పుతిప్పలు పెడుతున్నారు. మరోవైపు కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవకుంటే మరో ఐదేళ్లు ఆగాల్సి ఉంటుంది. విక్ష పార్టీలతో కలసి ఇండియా కూటమి ఏర్పాటు చేసినందున గెలుపు లక్ష్యంగా పోరాడుతోంది. అయితే నిధుల సమస్య కూడా తీవ్రంగా వెన్నాడుతోంది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడంతో పాటు.. 400 సీట్లను గెలుచుకోవాలనే లక్ష్యంతో బిజెపి వ్యూహాలను సిద్ధం చేస్తోంది. మరోవైపు ఓట్ల శాతాన్ని 50 శాతానికి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. 400 సీట్లు వచ్చినా బీజేపీ 50 శాతం ఓట్లను సాధించగలదా అనేది రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. 400 సీట్లు ఒక పార్టీ సాధించడం -మిగతా 2 లో



## కిషన్ రెడ్డితో ఒరిగిందేమీ లేదు

- తెలంగాణకు ఆయన చేసింది శూన్యం
- దానం నాగేందర్‌ను గెలిపించే బాధ్యత నాదే

-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

తరంగాలు-హైదరాబాద్,

సికింద్రాబాద్ ఎంపిగా, మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని అందుకే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి ఈ దఫ గెలవడం అసాధ్యమని అన్నారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని అన్నారు. ఇదే సమయంలో కేంద్రమంత్రిగా ఉండి సికింద్రాబాద్‌కు కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. సికింద్రాబాద్ ఎంపీగా దానం -మిగతా 5 లో

## మాదిగలకు ఎంపి సీట్లలో అన్యాయం జరగొద్దు

మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు



2 లో

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

- మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సీరియస్
- కోర్టుకు వెళతానని హెచ్చరించిన కెటిఆర్

తరంగాలు హైదరాబాద్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతోనే తమ ఫోన్‌లను ట్యాపింగ్ చేశారంటూ ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో సంచలనం రేపుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వార్తలపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ నేతలు, మంత్రిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అవసరమైతే కోర్టుకు వెళ్తానంటూ హెచ్చరించారు. నాపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు, మంత్రి కొండా సురేఖ పై కోర్టుకు వెళ్తానని అన్నారు. న్యాయపరంగా నాపై -మిగతా 2 లో

## రైతులకు 45 రోజులుగా పాలబిల్లుల పెండింగ్

- వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్

తరంగాలు హైదరాబాద్,



రాష్ట్ర వ్యాప్తంగా పాడిరైతులకు పాల బకాయలు ఉనాయని, వాటిని వెంటనే చెల్లించాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. 2 లక్షల మందికి పైగా పాడి రైతులు పాల ఉత్పత్తి సహకార సంఘాలుగా ఏర్పడి, ప్రభుత్వం నడిపే విజయ డెయిరీకి ప్రతీ రోజు పాలు -మిగతా 2 లో

# కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయిన రైతులు

(మొదటి తరువాయి)

కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో రైతులతో కలిసి బండి సంజయ్ 'రైతు దీక్ష' కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి ఓటేసిన రైతులు మోసపోయారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చేతులెత్తేసిందన్నారు.కోట్లాది రూపాయల ప్రకటనలతో 6 గ్యారంటీలను అమలు చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు?. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదు?. వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైందని బండి సంజయ్ ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనయ్ వెంటనే బోనస్ ప్రకటించాలన్నారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు తీసుకురాలేదు?. అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికందిన పంట నీళ్లపాలైందన్నారు. అకాల వర్షాలకు రాలిపోయిన మామిడి పిందెలను, రాలిన వడ్ల కంకులను మీడియాకు చూపిస్తూ. సాగునీరు లేక పంట ఎండిపోయి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.10 వేల సాయం ప్రకటించిన ప్రభుత్వం ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తోందని, రైతులు కష్టాల్లో ఉన్నారని, రూ.10 వేల సాయం సరిపోదన్నారు. తక్షణమే ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని,అట్లాగే రైతు భరోసా పేరుతో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు చెల్లించాల్సిందేనన్నారు. రైతు కూలీలకు సైతం ఏటా రూ.12 వేల ఇవ్వాల్సిందే. కేంద్రం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయరు? పంటల బీమాను అమలు చేయరు.. రైతులెలా బతకాలన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా తక్షణమే వడ్ల కొనుగోలు చేయాల్సిందేనని బండి సంజయ్ స్పష్టం చేశారు. వడ్ల కల్లాల వద్ద బస చేసి.. రైతులు పడుతున్న బాధలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, వడ్ల కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు. రైతు సంఘాలు, ప్రజా సంఘాలు తన దీక్షకు సంఘీభావం తెలపాలని కోరారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం కూడా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, 2-3 రోజుల్లో ప్రణాళికను వెల్లడిస్తామని బండి సంజయ్

# ఖమ్మం, కరీంనగర్‌లపై వీడని ఉత్కంఠ

(మొదటి తరువాయి)

వరంగల్‌లో కావ్యకు సీటుతో సమీకరణాలు మారుతున్నాయి. ఈ మేరకు సోమవారం రాత్రి ఏఐసీసీ అధికారిక ప్రకటన చేసింది. భారాస అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఆ అవకాశాన్ని వదులుకొని తండ్రి కడియం శ్రీహరితోపాటు కాంగ్రెస్‌లో చేరిన ఆమెకు అనుకున్నట్లుగానే సీటు కేటాయించారు. దీంతో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలోని 14 సీట్లకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ స్థానాలపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. ఖమ్మం స్థానంపై కాంగ్రెస్‌లోని అన్నివర్గాలూ గురిపెట్టడంతో పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయానికి రాలేకపోతోంది. ఇప్పటివరకు ఈ స్థానం కోసం వరంగల్ మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురామిరెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ్‌కుమార్ పోటీపడుతున్నారు. తాజాగా అదే జిల్లాకు చెందిన ఓ మీడియా సంస్థ అధిపతి కూడా రంగంలోకి దిగినట్లు సమాచారం. దీంతో ఈ సీటుపై నెలకొన్న ఉత్కంఠ మరింత ఎక్కువైంది. సీఈసీ సమావేశానంతరం రేవంత్‌రెడ్డి, మల్లు భట్టివిక్రమార్క.. కేసీ వేణుగోపాల్ ఇంటికివెళ్లి ఈనెల 6న తుక్కుగూడలో తలపెట్టిన కాంగ్రెస్ జనజాతర సభ సన్నాహక ఏర్పాట్లపై చర్చించారు. సభ నాటికి అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. సోమవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్లమెంటరీ పార్టీ నేత సోనియాగాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో జరిగిన కేంద్ర ఎన్నికల కమిటీ(సీఈసీ) సమావేశంలో పెండింగ్ స్థానాలపై చర్చించారు. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీలు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేశారు. కమిటీ సభ్యుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇతర పనుల వల్ల హాజరుకాలేకపోయారు. వరంగల్ అభ్యర్థిపై మాత్రమే ఏకాభిప్రాయం కుదరడంతో అధికారికంగా ప్రకటించారు. మిగిలిన మూడు స్థానాలకు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పేర్లు పరిశీలనలో ఉండటంతో వాటి ప్రకటనను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ స్థానానికి ఇబ్రహీం అలీ మస్కతీ, సమీర్‌ఖాన్‌లలో ఎవరో ఒకరి పేరును ప్రకటించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. కరీంనగర్ అభ్యర్థిత్వం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు, తీన్మార్ మల్లన్నల మధ్య దోబూచులాడుతోంది. ఇందులో రాజేందర్‌రావుకు సిటింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల మొగ్గు కొంత ఎక్కువగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో స్థానిక సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని ఎవరో ఒకరి పేరును ఖరారు చేయొచ్చన్న అభిప్రాయం పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది.

# భూకబ్జా కేసులో కెసిఆర్ అన్న కుమారుడు అరెస్ట్

(మొదటి తరువాయి)



ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కల్వకుంట్ల కన్నారావు సహా 38 మందిపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కన్నారావు ప్రధాన అనుచరుడు డేనియల్ సహా ఎనిమిది మందిని ఇప్పటిదాకా రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో జక్కిడి సురేందర్‌రెడ్డి, జక్కిడి హరినాథ్, కల్వకుంట్ల తేజేశ్వర్‌రావు అలియాస్ కన్నారావు, శివ, డేనియెల్ ప్రధాన నిందితులుగా ఉన్నారు. వీళ్లలో నలుగురిని ఇప్పటికే రిమాండ్ చేశారు. అయితే, తనపై ఆదిభట్ల పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కన్నారావు ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది. ఆ సమయంలో కన్నారావు పరారీలో ఉన్నారు. పోలీసుల అదుపులో ఉన్న డేనియల్ ఇచ్చిన సమాచారం ప్రకారం కన్నారావు సింగపూర్ పారిపోయినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో కల్వకుంట్ల కన్నారావును పట్టుకునేందుకు అప్పటి నుంచి ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఎట్టకేలకు ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు.

# పదేళ్ల కెసిఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం

(మొదటి తరువాయి)

తెలియదా అని సీఎం ప్రశ్నించారు. తుక్కుగూడలో ఈనెల 6వ తేదీన ఏఐసీసీ భారీ బహిరంగ సభకు ఎలాన్ చేసిందని.. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు తుక్కుగూడ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డితో పాటు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, మంత్రులు పరిశీలించారు. సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై నిర్వాహకులకు సీఎం రేవంత్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా వందశాతం పనిచేయాలని, ఆయన చేసిన సూచనలను ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలిపారు. 200 మంది రైతులు చనిపోయారని కేసీఆర్ అంటున్నారని.. నిజంగా చనిపోతే వివరాలు ఇస్తే నష్టపరిహర ఇచ్చి రైతులను అదుకుంటామని రేవంత్ ప్రకటించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ విధ్వంసానికి గురైందని ఆరోపించారు. కాంగ్రెస్ కు తెలంగాణ ప్రత్యేక స్థానం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తుక్కుగూడ జన జాతర సభకు ఖర్గే, రాహుల్, ప్రియాంక, ముఖ్య నేతలంతా వస్తున్నారని చెప్పారు. ఈ సభలో జాతీయ ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేస్తామని తెలిపారు. అదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని సీఎం కోరారు. గతంలో ఆరు గ్యారంటీలను తుక్కగూడ సభలోనే ఇచ్చామని.. అందులో 5 గ్యారెంటీలను అమలు చేశామన్నారు. తెలంగాణ నుంచి నేషనల్ మేనిఫెస్టో రిలీజ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ కు తెలంగాణ కంచుకోట అని నిరూపిస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే... రాష్ట్రానికి జరిగే మేలును ఈ సభ ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఈ సభలో మహిళలకు ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేస్తామన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలను తెలంగాణలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో.. ఎన్నికల కోడ్ రావడంతో పథకాలకు కొంత అంతరాయం కలిగిందని చెప్పారు. ఎన్నికల తర్వాత మిగతా హామీలను అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్ల తర్వాత అయినా మాజీ సీఎం కేసీఆర్ 'పొలం బాట' పట్టడం సంతోషమని చెప్పారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయినందుకు, కవిత జైలుకు పోయినందుకు కేసీఆర్‌ను చూస్తుంటే జాలి కలుగుతుందని అన్నారు. ఆయనకు ఏ సీజన్ ఎప్పుడు వస్తుందో తెలియదా అని ప్రశ్నించారు. కేసీఆర్ పాపాలతోనే ఈ కరువు పరిస్థితులు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఆయనను పాపాల భైరవుడు అన్నా తక్కువేనని అన్నారు. ఆయన చేసిన పాపాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖాతాలో వేయడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధును వేయడానికి 10 నెలల సమయం తీసుకుందని చెప్పారు. 65 లక్షల రైతుల ఖాతాలో తాము రైతుబంధు వేశామని.. మిగిలింది 4 లక్షల రైతులేనని ఎన్నికలు అయిపోగానే వీరికి కూడా రైతు బంధు వేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ మొన్నటి పర్యటనలో జనరేటర్‌తో ప్రెస్‌మీట్ పెట్టి విద్యుత్ పోయిందని తమ ప్రభుత్వంపై నిందలు వేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తాము ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తే తమను ఎక్కడికక్కడ అరెస్ట్‌లు చేశారని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసీఆర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాము తలుచుకుంటే కేసీఆర్ బయటకు వెళ్లేవారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఖాతాలో రూ. 1500 కోట్లు ఉన్నాయని.. రైతులకు రూ.100 కోట్లు సహాయం చేయొచ్చు కదా అని చెప్పారు. ఎంపీ ఎన్నికల కోసమే కేసీఆర్ రైతులపై కపట ప్రేమ చూపుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి సెటైర్లు వేశారు.

# 400 సీట్లు లక్ష్యం

(మొదటి తరువాయి)

ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యం గతంలో కాంగ్రెస్‌కు పోటీగా ఇతర పార్టీలు అంతగా ప్రభావం చూపించకపోవడంతో ఆ పార్టీ ఎక్కువ సీట్లతో అధికారాన్ని చేపట్టగలిగింది. అయితే దేశంలో 400కు పైగా సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ ఎప్పుడూ 50 శాతం ఓట్లు సాధించలేకపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ తన లక్ష్యాన్ని ఎలా చేరుకోగలదా లేదా అనేది ఆసక్తి రేపుతోంది. స్వతంత్ర భారత దేశంలో ఇప్పటివరకు 17 సార్లు లోక్‌సభ ఎన్నికలు జరగాయి. 10 సార్లు మాత్రమే పూర్తి మెజారిటీతో ఒకే పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోగలిగింది. కాంగ్రెస్ ఏడుసార్లు, బీజేపీ రెండుసార్లు, జనతా పార్టీ ఒకసారి పూర్తిస్థాయి మెజార్టీ సీట్లు గెలుపొందాయి. 7 సార్లు లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాలేదు. దేశంలో ఇప్పటి వరకు అత్యధిక సీట్లు, ఓట్లు 1984లో కాంగ్రెస్ పార్టీ సాధించింది. అదికూడా ఇందిర హత్యానంతరం రాజీవ్ పగ్గాలు చేపట్టినప్పుడు మాత్రమే సాధ్యం అయ్యింది. ఇందిరా గాంధీ హత్యానంతరం 1984లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 48.1 శాతం ఓట్లతో 415 సీట్లు గెలుచు కోగలిగింది. 415 సీట్లను గెలుచుకున్నప్పటికీ కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు 50 శాతం దాటలేదు. ఇందిరా గాంధీ హత్య తర్వాత దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 48.1 శాతం ఓట్లతో 415 సీట్లు గెలుచు కోగలిగింది, ఇది ఇప్పటి వరకు అతిపెద్ద రికార్డు. కాంగ్రెస్ 7 సార్లు పూర్తి మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా ఒక్కసారి కూడా 50 శాతం ఓట్లు సాధించలేకపోయింది. ప్రస్తుతం బీజేపీ మాత్రం 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలవడమే కాకుండా 50 శాతం ఓట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2024 ఎన్నికల్లో తమ



లక్ష్యాన్ని చేరుకునేందుకు బీజేపీ అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. 50 శాతం ఓట్లు దాటాలంటే బీజేపీకి 2019 కంటే 12 శాతం అధికంగా ఓట్లు రావాలి. దీనికోసం ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు చిన్న పార్టీలతో బీజేపీ చేతులు కలిపింది. ఇప్పటి వరకు ఉత్తరాదిలోనే అత్యధిక సీట్లు సాధించిన బిజెపి ఇప్పుడు దక్షిణాదిలో కూడా సీట్లు సాధించేలా పొత్తులకు శ్రీకారం చుట్టింది. అయోధ్యతో కొంత మార్పు వచ్చిందని భావిస్తోంది. ఈ ఎన్నికల్లో కమలం పార్టీ తన లక్ష్యాన్ని చేరుకుంటుందా లేదా అనేది జూన్4న తేలిపోనుంది.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

(మొదటి తరువాయి)

చేస్తున్న అబద్ధపు ఆరోపణలు ఎదుర్కొంటానని తెలిపారు. నిరాధారమైన, మతిలేని ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు మంత్రి కొండా సురేఖ, కేకే మహేందర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లీగల్ నోటీసులు.. పరువు నష్టం దావాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాస్తవాలను సరి చూసుకోకుండా... ఇలాంటి వార్తలను ప్రచురించే మీడియా సంస్థలకు కూడా లీగల్ నోటీసులు పంపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపుతుందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో తవ్వే కొద్దే అనేక సంచనల విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ అయ్యారు. అలాగే ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు ఏ1 నిందితుడిగా ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌పై కేసు నమోదైన వెంటనే ఆయన అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్ ఆదేశాల మేరకే హార్డ్ డిస్కులను ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు విచారణలో నిర్ధారణ అయ్యింది. ప్రస్తుతం వాటిని రికవరీ చేసిన పోలీసులు.. డిస్కుల నుంచి సమాచారాన్ని రిట్రీవ్ చేసే పనిలో పడ్డారు. మరోవైపు ప్రణీత్ రావుతో పాటు మాజీ అధికారి రాధాకిషన్ రావును కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన రిమాండ్ రిపోర్టులో పోలీసులు సంచలన విషయాలు బయటపెట్టారు. బీఆర్ఎస్ కోసం పోలీసులు డబ్బును తరలించడం.. ప్రత్యర్థి పార్టీలకు సంబంధించిన నగదును సీజ్ చేయడం వరకు ప్రభాకర్‌రావు 'స్పెషల్ ఆపరేషన్ టీమ్' విధులను రాధాకిషన్ వివరించినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది. పదవీ విరమణ చేసిన ప్రభాకర్‌రావును ఇంటెలిజెన్స్ చీఫ్(ఓఎస్‌డీ)గా నియమించడం గత ప్రభుత్వ పెద్దల వ్యూహాత్మక చర్య అని రాధాకిషన్‌రావు పేర్కొన్నట్లు దర్యాప్తు అధికారులు రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడించారు. ఈ క్రమంలో కేటీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు బీఆర్ఎస్‌లో తీవ్ర కలవరాన్ని రేపుతున్నాయి. అవి నిరాధారమైన ఆరోణలని కేటీఆర్ చెప్పినప్పటికీ ఈ వ్యవహారనికి సంబంధించి పార్టీ అధినేత కేసీఆర్ నుంచి ఎలా స్పందిస్తారన్నది చూడాలి

# మాదిగలకు ఎంపి సీట్లలో అన్యాయం జరగొద్దు

## -మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

తరంగాలు-హైదరాబాద్,



కాంగ్రెస్ మాదిగలను దూరం చేసుకోవద్దని మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతోందని.. రేవంత్ పాలనపై ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా పాలన కొనసాగిస్తోందని చెప్పారు. మాదిగ సమాజం చాలా వెనకబాటులో ఉందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మాదిగలు కీలక పాత్ర పోషించారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు అన్యాయం జరిగిందని విమర్శలు వస్తున్నాయన్నారు. ఒక మాదిగ బిడ్డగా తనకు బాధగా ఉందని చెప్పారు. మాదిగల గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుందని అనుకుంటున్నానన్నారు. మాదిగల కోట మాదిగలకు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. కాంగ్రెస్ మాదిగలకు దూరం కాకూడదని... దీన్ని సరిచేయాలని కాంగ్రెస్ పెద్దలకు వేడుకుంటున్నానని చెప్పారు. ఒక జాతికి అన్యాయం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేయాలని కోరారు. రేవంత్ రెడ్డికి తెలియకుండా ఇది జరిగింది కాదని అందరికీ సమన్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ మాదిగల అభివృద్ధికి కట్టుబడి ఉన్న పార్టీ అని మోత్కుపల్లి నర్సింహులు అన్నారు.

# రైతులకు 45 రోజులుగా పాలబిల్లుల పెండింగ్

(మొదటి తరువాయి)

సరఫరా చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ 15 రోజులకు ఒకసారి పాడి రైతులకు బిల్లులు చెల్లించేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిల్లుల చెల్లింపు సకాలంలో జరగడం లేదని మండిపడ్డారు. 45 రోజుల పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. 45 రోజులకు గానూ దాదాపు 80 కోట్ల రూపాయలు ప్రభుత్వం పాడి రైతులకు చెల్లించాల్సి ఉంది. బ్యాంకులలో, మహిళా సంఘాలలో, వడ్డీ వ్యాపారుల దగ్గర ఇలా వివిధ మార్గాల ద్వారా అప్పు చేసి పాడి రైతులు పశువులు కొనుగోలు చేశారు. అప్పుల కిస్తీలు క్రమం తప్పకుండా కట్టుకోవాల్సి ఉంది. పశువులకు దాణా, మిాండ్రాల్ మిక్షర్, కాల్షియం, మందులు ఇతరత్రా సామగ్రి కూడా రోజూ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పాడి పశువులను పోషిస్తున్న వారంతా పేదలు, మధ్యతరగతి ప్రజలే. ఏరోజు కష్టంతో ఆ రోజు వెళ్లదీసుకుంటున్నారన్నారు హరీష్ రావు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తీసుకున్న అప్పుకు వడ్డీ కూడా కట్టలేని పరిస్థితి. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి బిఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించిన మాదిరిగానే ప్రతీ 15 రోజులకోసారి బిల్లులు చెల్లించాలని, పెండింగులో ఉన్న రూ.80 కోట్ల బిల్లులను మొత్తం ఒకేసారి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు మాజీ మంత్రి హరీష్ రావు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463 ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

# సైబర్ నేరాగాళ్ల మోసాల బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్త వహించాలి

**-సైబర్ నేరాల నియంత్రణ కోసం పోలీస్ స్టేషన్ వారికి ప్రత్యేక ఫోన్ నంబర్లు**
**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్.**



**మహబూబాబాద్ తరంగాలు న్యూస్**

మహబూబాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్.మాట్లాడుతూ... పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్ క్షేత్ర స్థాయిలో పని చేస్తుంది తద్వారా సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ సైబర్ నేర బాదితులకు మెరిగ్గైన సేవలు అందించడానికి సైబర్ వారియర్స్ కి ఒక మొబైల్ ఫోన్ తో పాటు సిమ్ ని ఈరోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఏక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్ వారీగా ఈ విభాగాలు కృషి చేస్తాయని తెలిపారు. సైబర్ కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలు సేకరించి నేరస్థులను గుర్తించటం, నేరగాళ్లకు శిక్ష పడేలా చేయడం, బాధితులకు న్యాయం చేయడం అనేది సైబర్ వారియర్స్ చాలెంజ్ గా తీసుకొవాలన్నారు. పోలీస్ శాఖలో నియమితులై పూర్తి స్థాయిలో టెక్నాలజీపై పట్టున్న సిబ్బందిని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించి ప్రజలకు త్వరితగతిన సేవలించేలా ఈ సైబర్ వారియర్స్ ని తయారు చేసినామని తెలిపారు. ఈ సైబర్ వారియర్స్ సైబర్ ఆర్థిక నేరాలు, కంప్యూటర్ వైరస్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ చాలెంజెస్, రిస్క్ అండ్ మేనేజ్‌మెంట్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ యాక్ట్, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఇంటర్‌నెట్ డేటా సెంటర్, నెట్ వర్కింగ్ వ్యవస్థ, నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్, ఇన్ఫర్మేషన్ ఆడిటింగ్ కంప్లైన్స్, ఐవోటీ, క్లిష్టమైన వెబ్ అప్లికేషన్స్, సెక్యూరిటీ రిస్క్, మొబైల్ అప్లికేషన్స్ సెక్యూరిటీ, సోషల్ మీడియా ఇన్ ఈ గవర్నెన్స్, ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ తదితరాలపై శిక్షణ ఇచ్చినామని అన్నారు. జిల్లా పరిధిలో 18 పోలీస్ స్టేషన్లో 18 మంది సిబ్బందిని సైబర్ క్రైమ్ నేరాలను పరిష్కరించేందుకు కేటాయించినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్. తెలిపారు. కాబట్టి ప్రజలు సైబర్ నేరాగల్ల మోసాల బారినపడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా ప్రజలను కోరినారు. ఈకార్యక్రమంలోజిల్లాఅదనపు.ఎస్పీ జోగుల చెన్నయ్య ,సైబర్ క్రైమ్ డి.ఎస్.పి.శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్ సీఐ వెంకటేశ్వర్లు,ఎస్.ఐ కరుణాకర్,సైబర్ వారియర్ కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ల వారీగా సైబర్ వారియర్స్ ఫోన్ నంబర్స్ కొత్తగూడ - 8712658034 కేసముద్రం - 8712658035 కురవి - 8712658036 మరిపెడ - 8712658037 గార్ల - 8712658038 దంతాలపల్లి - 8712658039 పెద్ద వంగర - 8712658040 డోర్నకల్ - 8712658041 సీరోల్ - 8712658042 గూడూరు - 8712658043 నర్సింహులపేట - 8712658044 మహబూబాబాద్ రూరల్ - 8712658045 నెల్లికుదురు - 8712658046 చిన్న గూడూరు - 8712658047 తొర్రుర్ - 8712658048 బయ్యారం - 8712658049 గంగారాం - 8712658050 మహబూబాబాద్ టౌన్ - 8712658051

# గొర్రెల మంద పై కుక్కల దాడి
## 6 గొర్రె పోతులు మృతి

**-కుక్కలను అరికట్టడంలో మండల,గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం**
**-దిక్కుతోచని స్థితిలో గొర్రెల కాపరి**
**-80 వేల రూపాయల వరకు నష్టపోయామంటూ గొర్రెల కాపరి ఆవేదన**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేశాయి. గొర్రెల మందపై దాడి చేసి పలు గొర్రెపోతులను చంపేశాయి. ఈ సంఘటన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల లోని చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు కాకరవాయి గ్రామానికి చెందిన పచ్చిపాల నాగయ్యకు చెందిన గొర్రెల మంద పై ఉదయం 9 గంటల సమయంలో కుక్కలు దాడి చేసాయి. ఈ ఘటన లో 6 గొర్రెపోతులు మృతి చెందాయని, మృతి చెందిన గొర్రెపోతుల విలువ 80 వేల రూపాయలకు పైగా ఉంటాయని,మరి కొన్ని గొర్రెపోతులు గాయాలు అయ్యాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బతుకుదెరువు కోసం అప్పుచేసి గొర్రెపోతులను కొనుక్కొని జీవనం సాగిస్తున్న తనకు మండల గ్రామ పంచాయతీ అధికారులు కుక్కలు అరికట్టడంలో విఫలం కావడం వల్లనే రోడ్డున పడ్డానని ప్రజలతో తన బాధను చెప్పుకుంటున్నారు.

# నిరుపేదలకు బాసటగా తన వంతు కృషి చేస్తున్న కోల సైదులు ముదిరాజు




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణం ఎండాకాలం కావడంతో నిరు పేదలకు గొడుగులు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జన సేవా సంఘం దివ్యాంగ చార్టర్ ప్రెసిడెంట్ కోల సైదులు ముదిరాజు అదే విదంగా ప్రతి సంవత్సరం చలికాలంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నిరు పేదలకు బాసటగా తన వంతు కృషిచేస్తున్న కోల సైదులుకు పలువురు హార్షం వ్యక్తం చేస్తున్నారు

# నిజాయితీ చాటుకున్న జర్నలిస్టు సురేష్

**-దొరికిన చెక్కు బాధితునికి అందజేత**
**-అభినందించిన టూ టౌన్ సిఐ నాగరాజు**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

దొరికిన చెక్కును బాధితునికి అందించి జర్నలిస్టులు నిజాయతీ చాటుకున్నారు. సోమవారం సాయంత్ర నార్కెట్పల్లి అద్దంకి బైపాస్ రోడ్డులోని ఉషారాణి హెూటల్ సమీపంలో 1.50 లక్షల విలువ చేసే చెక్కు నవతెలంగాణ రూరల్ రిపోర్టర్ బొమ్మగాని సురేష్ కు దొరికింది...ఆ చెక్కు సెల్ఫ్ గా ఉండటం...కనీసం అకౌంట్ పే లేకుండా కేవలం పేరు మీద చెక్కు ఉన్నది...అట్టి చెక్కు వెనుకాల వేముల పల్లి మండలంలోని శెట్టిపాలెం లోని లక్ష్మిగణపతి రైస్ ఇండ్రస్ట్రీ అని స్టాంప్ ఉన్నది..ఈ విషయం నవ తెలంగాణ డివిజన్ రిపోర్టర్ ఆయూబ్ కు సమాచారం ఇవ్వగా. సంబంధిత రైస్ ఇండ్రస్ట్రీ యజమాన్యానికి, పోలీసులకు సమాచారం అందించారు.వారి ద్వారా బాధితుని వివరాలు సేకరించారు. అట్టి చెక్కు దారుడు త్రిపురారం మండలంలోని కంపాలపల్లి కి చెందిన పనస నాగరాజు గత నెల 26న లక్ష్మీగణపతి రైస్ మిల్లులో 74 క్వింటాళ్ల ధాన్యం అమ్మగా ఈనెల ఒకటో తేదీన సోమవారం ఆయన పేరు మీదన రైస్ మిల్ యాజమాన్యం చెక్కు జారీ చేశారు. చెక్కు తీసుకుని వెళుతుండగా మార్గమధ్యంలో జారి పడిపోవడంతో రిపోర్టర్ బొమ్మగాని సురేష్ కు దొరికింది. బాధితుని వివరాలను సేకరించి, సమాచారం ఇచ్చి




మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐ పి. నాగరాజు ఆధ్వర్యంలో బాధితునికి చెక్కు అందజేశారు. దొరికిన చెక్కును నిజాయితీగా బాధితులకు అందజేసిన రిపోర్టర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాంబాబు, ఏఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి తుమ్మల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఖమ్మం టి ఎన్ జి ఓస్ ఫంక్షనల్ హాల్‌లో ఖమ్మం ముస్లిం యువత ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రంజాన్ నెల ఉపవాసల పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేసి అందరూ కలిసి ఈ ఉపవాస కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అన్నారు. ఇతర మైనారిటీ పెద్దలు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జావిద్, కార్పొరేటర్ ముస్తఫా ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

# కల్లి బొల్లి మాటలు నమ్మకండి
## కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా పథకాలను అమలు చేస్తుంది

**- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్**



**తరంగాలు -కామారెడ్డి**

కల్లి బొల్లి మాటలు నమ్మకండి, కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా పాథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్లారెడ్డి సెగ్మెంట్ రామారెడ్డి మండల కేంద్రంలో గల కాలభైరవ స్వామి పవిత్ర పుణ్యక్షేత్రాన్ని మంగళవారం దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. అనంతరం మండల కేంద్రంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందిన కుటుంబాలను పరామర్శించడం జరిగిందన్నారు అనంతరం కన్నాపూర్ గ్రామంలో పలువురుని పరామర్శించడం జరిగిందన్నారు . కాంగ్రెస్ పార్టీ చేతల ప్రభుత్వం - మాటల ప్రభుత్వం కాదని అన్నారు. మోడల్ గృహ పథకాన్ని ఎన్నికల అనంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదవారికి కలలుగన్న గృహ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కన్నాపూర్ గ్రామానికి బ్రిడ్జి ,రోడ్లు ,సిసి రోడ్లు, డ్రైనేజీలు, నిర్మించేలా నిధులు సమకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ,రామారెడ్డి జడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి ,సొసైటీ డైరెక్టర్ లక్ష్మా గౌడ్, మండల వైస్ ఎంపీపీ రవీందర్రావు , రమేష్ గుప్తా , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి , వివిధ గ్రామాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిలువ నీడలేని అనాధలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత



**తరంగాలు/కేసముద్రం/**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లాశాఖ కేస ముద్రము గ్రామ శివారు చైతన్య నగర్ కాలనీ లో ఈ మద్యనె తమ తల్లిదండ్రులను కోల్పోయి నిలువ నీడ లేక తమకు వున్న కొద్ది పాటి స్థలంలో ట్‌టు వేసుకొని గత 4 రోజులుగా నివసిస్తున్న పిల్లలు దేవేందర్ 16,అమర్ 14,అఖిల 12 ల పరిస్థితి తెలుసుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ శాఖ వారు మంగళవారం తాత్కాలిక వసతి కొరకు ఒక టారపాలిన్, మరియు 3 వూలు దుప్పట్లు, 3, దోమ తెరలు, 10 రోజులకు సరిపడ బియ్యం మరియు నిత్యావసర సరుకులు, సబ్బులు, మరియు ఇతర వస్తువులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి, వర ప్రసాద్ , కోశాధికారి ఎం, వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావుల రవిచంద్ర రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గొర్రె వెంకన్న, సభ్యుడు సాయి మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, బంధువులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# కెసిఆర్ కళాభారతి పేరు తొలిగించాలి

-కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...
- ఆర్డీవో కీ వినతిపత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకలవేణు గోపాల్ రెడ్డి





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు ఆర్డీవో కార్యాలయంలో స్థానిక ఆర్డిఓ కి కెసిఆర్ కళాభారతి పేరు మార్పు గురించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మినీ రవీంద్ర భారతి గా పిలవబడుతున్నటువంటి కళాక్షేత్రానికి ఎలాంటి తీర్మానాలు లేకుండా, ఏ అధికారి యొక్క ఉత్తర్వులు కూడా లేకుండా కాంట్రాక్టర్ అత్యుత్సాహంతో తనకు నచ్చిన రీతిలో కెసిఆర్ కళాభారతి పేరును బోర్డుగా రాయించడం జరిగింది. ఈ కళాక్షేత్రానికి సంబంధించినటువంటి గవర్నమెంట్ లావాదేవీలన్నీ కూడా మినీ రవీంద్ర భారతి పేరు మీదనే జరిగినట్లు సమాచారం. కాబట్టి ఈ కళాభారత్ కి గతంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అప్పటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు దివంగత నేత జయపాల్ రెడ్డి ఈ కళాక్షేత్రాన్ని శాంక్షన్ చేయించి ఈ భవన నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులను కూడా సమకూర్చడం జరిగిందని పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగినవని కాబట్టి దీనిని మినీ రవీంద్ర భారతి గానే పిలవాలని తమరికి విన్నవించుకుంటూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందువలన ఎలాంటి రాజకీయ నాయకుల పేర్ల మీద కళాక్షేత్రాలు ఉండకూడదు కాబట్టి వెంటనే ఆ బోర్డును తొలగించి సదరు కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని మనవి పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఇన్చార్జీలు అందరు కూడా కష్టపడి నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా కుందూరు రఘువీర్ రెడ్డి ని మిర్యాలగూడ నియోజకవర్గం నుండి లక్ష మెజార్టీ ఇవ్వాలని కోరడం జరిగినది. గత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించి ప్రస్తుతం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆరు ఇంటిలో అమలతో పాటు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలతో పాటు నిరుపేదలకు అందుబాటులో నాయకులను ఉంచుతూ ప్రజా పాలన సాగిస్తున్న విషయాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే కాలంలో ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందేలా రఘువీర్ రెడ్డిని గెలిపించుకోవాలని తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మెజారిటీ స్థానాలు గెలుచుకొని మున్సిపాలిటీ నీ కైవసం చేసుకోవాలని నాయకులకు కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడ బోయిన అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ ,జావీద్, చల్ల నాగమ్మవెంకన్న, గుంజా చంద్రకళశ్రీనివాస్, కోడి రెక్కఇంద్ర కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజార్, మాజీ కౌన్సిలర్లు ఆలగడప గిరిధర్, పాతూరి ప్రసాద్, యాదగిరి, బల్గురు శ్రీనివాస్, వార్డ్ ఇన్చార్జిలు సలీం, ఆరిఫ్, నాగిరెడ్డి ,గోవర్ధన చారి, వెంకటకృష్ణ, అబ్దుల్లా, విష్ణు, చక్రి, మంగ్య నాయక్, బెజ్జం నాగరాజు, పర్వేజ్ ఖాన్, ఇమ్రాన్, అనిల్, గోదాల జానకి రామ్ రెడ్డి, బంటువీటి,కాశయ్య, హలీం, సంతోష్, రమేష్ నాయక్, సికిందర్, అవుట శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ హ్యాండ్ రైటింగ్ కాంపిటేషన్‌లో జాతి గర్వపడేలా బహుమతి అందుకున్న బంజారా ముద్దుబిడ్డ

**పినపాక/తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ గిరిజన మోర్చా అధికార ప్రతినిధి బట్టు నాగేశ్వరరావు కుమార్తె చుడి కుడిత నాచియార్ 9 వ తరగతిలో హ్యాండ్ రైటింగ్ కాంపిటేషన్లో ప్రపంచవ్యాప్తముగా 3వ స్థానంలో విజయం కైవసం చేసుకునీ పలువురికి ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా చూడి కుడిత నాచియార్ కు పాఠశాల గురువులు రాజకీయ నేతలు అధికారులు అభినందించి ఆశీస్సులు అందజేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థుల ప్రతిభాలను గుర్తిస్తూ ఇంటర్నేషనల్ కాంపిటేషన్లలో అన్ని రంగాలలో పాల్గొనేలా చేసి వారి ప్రతిభను వెలుగులోకి తీసుకొస్తు అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలుస్తున్న జైన్ ఇంటర్నేషనల్ స్కూల్ యజమాన్యానికి సహకరించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ కి ధన్యవాదాలు




తెలియజేశారు. ఈ సందర్భంగా భట్టు చుడి కుడిత నాచియార్ తల్లిదండ్రులు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం నిర్వహించే పోటీ ప్రపంచంలో అనేకమంది విద్యార్థిని విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపేలా జాయిన్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం ఎప్పటికీ కృషి చేయాలని తెలియజేశారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అమ్మలను గన్న అమ్మ పద్మావతి అమ్మ కృపా కరుణ తో నానమ్మ కీర్తిశేషురాలు భట్టు సాలి బాయి తాతయ్య కీర్తిశేషులు స్వతంత్ర సమరయోధులు భట్టు భల్యా నాయక్ ఆశీర్వాదములతో తల్లి తండ్రుల దీవెనలతో కుటుంబ సభ్యుల కృపా కరుణతో బంధు మిత్రులందరి ప్రేమానురాగాలతో సమాజంలో సత్ప్రయోజకులుగా ఎదిగి మంచి పేరు ప్రఖ్యాతలను సాధించి కోట్లాదిమందికి ఆదర్శవంతురాలుగా నిలవాలని తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చి సమాజానికి సేవ చేసే విధంగా నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా దీవెనలు అందించారు.

# 5కె రన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతం





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ జండా ఊపి ప్రారంభించారు. వివిధ వర్గాల వారు స్వచ్ఛందంగా 5కె రన్ లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటారు. వివిధ శాఖల అధికారులతో పాటు యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగస్వాములయ్యారు. 5కె రన్ విజయవంతానికి ముందస్తుగానే అధికారులు విస్తృత స్థాయిలో చేపట్టిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇచ్చాయి. సర్దార్ పటేల్ స్టేడియం నుండి చేపట్టిన 5కె రన్ ను జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెకర్స్ సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, జెండా ఊపి ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వివిధ వర్గాల వారు సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం పార్క్ వరకు పరుగు నిర్వహించారు. పరుగులో ప్రతిభ కనబరిచిన నలుగురికి జిల్లా కలెక్టర్ నగదు బహూకరించారు. అనంతరం అందరూ కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5కె రన్ లో వెయ్యి మంది యువత పాల్గొన్నారని, వీళ్ళందరూ కూడా తప్పనిసరిగా ఓటర్ గా పేరు నమోదు చేసుకోవాలని, నమోదు చేయడానికి ఏప్రిల్ 14 లాస్ట్ డేట్ అని, నమోదయిఉంటే ఓటు హక్కుని తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి మే 13వ తారీకు ఉపయోగించుకోవాలని సూచించారు. సి విజిల్ యాప్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఈ యాప్ ని డౌన్లోడ్ చేసుకుని, రాజకీయ నాయకులు ప్రలోభాలకు గురి చేస్తే ఒక ఫోటోతీసి పంపిస్తే టీం వెంటనే అక్కడికి వెళ్లి వాళ్ళని అదుపులోకి తీసుకుంటుందని చెప్పారు. మునిసిపల్ కమిషనర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, 13వ తేదీన జరిగే ఎన్నికల్లో వినియోగించుకోవాలని కోరారు. ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా వారి ఓటు హక్కు ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చని, సి విజిల్ యాప్ ద్వారా అవినీతి అక్రమాలను అరికట్టవచ్చని చెప్పారు. 5కె రన్ లో పాల్గొన్న , శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, యూవరాజ్, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు సామాన్యుడి చేతిలో వజ్రాయుధమే

-ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ




**పినపాక/తరంగాలు**
ఎంతోమంది త్యాగధనుల పోరాటపరితంగా ఓటు హక్కు సాధించామని ఓటు హక్కు ద్వారా ప్రజలే పాలకులవుతారని పినపాక ఎంపీడీవో రామకృష్ణ తెలియజేశారు. మంగళవారం పినపాక మండల కేంద్రంలో ఓటు వినియోగం పై ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో జ్యోతి హాజరై శ్రీ శక్తి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పినపాక మండల కేంద్రం నుండి ఈ బయ్యారం క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటు వజ్రాయుధం అంటూ ఓటును అమ్ముకోవద్దంటూ స్థానికులు నినాదాలు చేశారు. ఓటుకు ఉన్న విలువను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు మీ భవిష్యత్తు అంటూ ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ .బయ్యారం సెక్రటరీ జైపాల్ రెడ్డి, ఏపీఓ వీరభద్ర స్వామి, ఐకెపి వివోలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతారాయనికి వినియోగదారులు సహకరించాలి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ కరెంటు వినియోగదారులకు తెలియజేయినది ఏమనగ బుధవారం రోజు ఉదయం 9గం,,లనుండ 10గ,,ల వరకు మిర్యాలగూడ సబ్ డివిజన్ ఏడిఈ కోడి రెక్క రవికుమార్, ఎఈ టౌన్-2 , వెంకటేశ్వర్లు మిర్యాలగూడ టౌన్ - 1 మరియు 2 పరిధిలోని 11 కెవి డాక్టర్స్ కాలనీ ఫీడరు లో గల చెట్లు తొలగించుటకు ఎల్ సి తీసుకోబడును. దీనివలన డాక్టర్స్ కాలనీ, రెడ్డి కాలనీ, చర్చి రోడ్డు, ఇస్లాంపుర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిరుపివేయబడును. కనుక వినియోగదారులు సహకరించగలరని ప్రజలకు కోరారు

# మహనీయుల విగ్రహాల వద్ద ఘనంగా బొమ్మల కట్టయ్య జయంతి వేడుకలు






**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
దళిత రత్న, ప్రజా రత్న, భీమ్ రత్న,అవార్డుల గ్రహీత తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ మాజీ సభ్యులు భారతీయ బౌద్ధ మహాసభ జాతీయ కార్యదర్శి ఉపాసక బొమ్మల్ల కట్టయ్య జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు... కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద ఉపాసక బొమ్మల కట్టయ్య జయంతి ఉత్సవాలు కార్యక్రమం మహనీయుల విగ్రహాల వద్ద నిర్వహించారు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మరియు అంబేద్కర్ భవన్ కమిటీ మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు సమర్పించి బుద్ధివందనం గావించి ఆ తదనంతరం ఉపాసక బొమ్మల కట్టయ్య స్మారకంగా బి కే ఫౌండేషన్ ఏర్పాటు చేసినారు. ఇట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు ప్రజా కార్యక్రమాలు చేసేందుకు ఫౌండేషన్ ఏర్పాటు చేసినాము అని కట్టయ్య కుమారుడు బిఎస్ఐ మరియు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబేద్కర్ తెలిపినారు అదేవిధంగా మంగళవారం రోజు సుమారు వందమంది విద్యార్థులకు నూతన బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల రవి రమాదేవి మేడం అని శెట్టి రజిత పాల్గొని కట్టయ్య సేవలు కొనియాడారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కుమార్తె తరాల రాజమణి కారం శెట్టి సుజాత బొమ్మల గౌతం వార్డ్ పెద్దమనిషి కడారి కుమార్ బిఎస్ఐ నాయకులు కృష్ణస్వామి ఎల్లయ్య జాన పట్ల సారయ్య సురేందర్ వెంకన్న మహంకాళి యాదగిరి జక్కుల రాజు భాస్కర్ కుమార్ స్వామి ఐలయ్య రమేష్ బాబు కుటుంబ సభ్యులు సిద్దు రవితేజ సిద్దు వార్డులోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ఫెయిల్యూర్

**-రైతుబంధును కొందరికే ఇచ్చారు**
**-సీఎం రేవంత్‌పై బాల్క సుమన్ ఆగ్రహం**



**తరంగాలుహైదరాబాద్, :** రైతులందరికీ రైతుబంధు డబ్బులు ఇప్పటికీ రాలేదని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అన్నారు. మంగళవారం నాడు తెలంగాణఏ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రైతు బంధు కోసం గత ప్రభుత్వం ఖజానాలో ఉంచిన నగదును సీఎం రేవంత్‌రెడ్డి మింగేశారని ఆరోపించారు. రైతు బంధు నిధులు కొన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీకి, ఇంకొన్ని ఢిల్లీకి కప్పం కట్టారని విమర్శించారు. ఇంత తక్కువ కాలంలోనే ఫెయిల్యూర్ అయిన ప్రభుత్వాన్ని దేశంలో ఎక్కడ చూడలేదన్నారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణిలోనే రేవంత్ ప్రభుత్వం పని చేస్తుందని మండిపడ్డారు. రైతు శ్రేయస్సును రేవంత్ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. బీఆర్ఎస్ రో÷-డడెక్కితే తప్పా ప్రాజెక్టుల నుంచి నీరు వదలరా? అని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను ఈ ప్రభుత్వం ఎందుకు రద్దు చేస్తోందని ప్రశ్నించారు. పేదల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా పక్కన పెట్టారన్నారు. పేదలను ఇబ్బంది పెడితే దేవుని ఆశీర్వాదం కూడా రేవంత్‌కు ఉండదన్నారు. 2014నుంచి 23వరకు ఫోన్ ట్యాపింగ్ జరిగింది అంటున్నారని చెప్పారు. అయితే అప్పటి హోం సెక్రెటరీలను, డీజీపీలను ఇతర అధికారులను అందరినీ విచారించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆ ఒక్క సామాజిక వర్గాన్ని ఎందుకు టా÷-గ్గ్గట్ చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్ కేబినేట్‌లో అందరూ రెడ్డి అధికారులే ఉన్నారన్నారు. పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టాలని రేవంత్ అన్నారని.. మరి తమ పార్టీ నుంచి గెలిచిన వారిని ఎందుకు కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని నిలదీశారు.

# నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** మంగళవారం తెలంగాణ నాలుగవ తరగతి యూనియన్ ఎన్నికలు వరంగల్ ఉమ్మడి జిల్లా కొ ఆర్డినేటర్ ఎల్.దాస్య నాయక్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వరంగల్ జిల్లా టి ఎన్ జి ఓ అధ్యక్షులు గజ్జెల రాంకిషన్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలుపుతూ జిల్లాలో నాలుగవతరగతి ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడాలని తెలిపారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి వరంగల్ జిల్లా టి ఎన్ జి ఓ అధ్యక్షుల చేతుల మీదుగా నియమక పత్రాలు అందజేశారు.నూతన అధ్యక్షులుగా ఎం.సాంబయ్య కార్యదర్శి కె.భానుప్రకాష్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.మల్లేశం లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాలుగువతరగతి అసోసియేట్ అధ్యక్షులు ఎల్. దాస్య నాయక్,వరంగల్ జిల్లా టీఎన్‌జీవో అధ్యాక్షులు జి.రాంకిషన్,కార్యదర్శి జి.వేణు గోపాల్,కోశాధికారి పి.సదానందం జిల్లా భాధ్యులు రజనీకాంత్,హనుమకొండ నాలుగవ తరగతి కార్యదర్శి సి హెచ్ రాజు లు పాల్గొనరు.

# ఈటెల భారీ మెజారిటీ గెలుపే లక్ష్యంగా
# ప్రచారంలో పాల్గొన్న భట్టు నాగేశ్వరావు

**పినపాక/తరంగాలు** నరేంద్ర మోడీ నాయకత్వంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉద్యమ నాయకులు ఈటెల రాజేందర్ విజయానికి మద్దతుగా భారతదేశ అభివృద్ధి కోసం గత పది ఏళ్లలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన కృషి తెలంగాణ రాష్ట్రంలో ఈటెల రాజేందర్ అందించిన సేవలు గురించి తెలియజేస్తూ ,ముచ్చటగా 3వ సారి అత్యధిక మెజార్టీతో భారతదేశ ప్రధానమంత్రి గా నరేంద్ర మోడీ ని గెలిపించుకొని భారతదేశాన్ని సస్యశ్యామలంగా అభివృద్ధి ప్రయాణంలో ప్రయాణించేలా చేసుకోవాలని మోడీ అభివృద్ధి ఈటెల భరోసా అనే నినాదంతో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో కళాబృందం చే ప్రతిరోజు వీధి నాటకం నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ బిజెపికి ఓటువేసి దేశ అభివృద్ధికి పాల్పడాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఉద్యమ నాయకులు ఈటెల రాజేంద్ర ను గెలిపించుకొని మల్కాజ్గిరి పార్లమెంటును అన్ని విధాలుగా అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకునేలా ప్రజలు దీవించి పార్లమెంటుకు పంపించాలని మల్కాజ్గిరి పార్లమెంట్ ప్రజలకు కళాకారుల కళాబృందంతో నాట్యాలతో ఆటపాటలతో భరోసా కల్పించారు గిరిజన మోర్చ



అధ్యక్షుడు బట్టు నాగేశ్వరరావు. అదేవిధంగా ఈటల రాజేందర్ కి విజయం చేకూర్చేలా ప్రతి బిజెపి కార్యకర్త చేస్తున్న కృషి అభినందనీయం మల్కాజ్గిరి గడ్డపైన బిజెపి కాషాయ జెండా ఎగరవేయడం కాయం ఈటల రాజేందర్ ను విజయాన్ని ఎవరు అడ్డుకోలేరు. ఈ ఈరోజు కళాబృందం కళాకారుల నాట్యం చేత మేడ్చల్ మున్సిపాలిటీ లో మేడ్చల్ మున్సిపాలిటీ నాయకులు పట్టణ నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో నేషనల్ హైవే వివేకానంద విగ్రహం వద్ద మరియు పోలీస్ కోట్రాసు వద్ద అలాగే కె.ఎల్.ఆర్ కాలనీ శివాజీ విగ్రహం వద్ద అత్ వెలి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ్చల్ అసెంబ్లీ ఇన్చార్జి భట్టు నాగేశ్వరరావు బిజెపి సీనియర్ నాయకులు జగన్ గౌడ్, కొండ ఆంజనేయులు, వంజరి వంశీ, వంజరి భానుచందర్, గౌలికర్ మహేష్ బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మేడ్చల్ మున్సిపాలిటీ పట్టణ నాయకులు బిజెపి కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమలో పాల్గొని ఈటెల రాజేందర్ కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ప్రజలు దీవించి గెలిపించాలని కోరారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే
# లక్ష్యంతోనే ఆరోగ్య మహిళా కార్యక్రమం

**-ఎంసిహెచ్ పిఓ డాక్టర్ చైతన్య**





**పినపాక/తరంగాలు** మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య మహిళా కార్యక్రమం అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో నిర్వహిస్తున్నామని ఎంసిహెచ్ పిఓ డాక్టర్ చైతన్య తెలియజేశారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలో గల జానంపేట, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చెకింగ్ లు, సాధారణ డెలివరీలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ క్లినికుల ద్వారా మహిళలకు బీపీ, షుగర్‌తోపాటు క్యాన్సర్ పరీక్షలు కూడా నిర్వహిస్తారన్నారు. ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, అక్కడే మందులు అందిస్తారని, 8 ప్యాకేజీల్లో 57 రకాల టెస్టులు అందుబాటులో ఉంటాయన్నారు.. ప్రాథమిక టెస్టులతోపాటు పోషకాల లోపం, సంతానలేమి, మెనోపాజ్, ఎస్టీడీ, పీసీవోడీ, ఐవీ తదితర సమస్యలకు చికిత్సలు అందిస్తారని తెలిపారు.. క్యాన్సర్ తదితర తీవ్ర సమస్యలు ఉంటే నిమ్స్, ఎంఎన్‌జే వంటి పెద్ద దవాఖానలకు రెఫర్ చేస్తారన్నారు. ఉమెన్ క్లినిక్‌లకు వచ్చే రోగుల వివరాలన్నీ ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తారని వీటిని రెఫర్ దవాఖానలకు లింక్ చేస్తారన్నారు. ఆయా దవాఖానల్లో రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ శృతి, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్
# మహారాజ్ 314 వ వర్ధంతి వేడుకలు

**-ముచ్చర్ల గ్రామ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రప కన్వీనర్ చిర్ర సుమన్ గౌడ్**





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల 1వ డివిజన్ ముచ్చర్ల గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ముచ్చర్ల గౌడ సంఘం ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న 30 సంవత్సరాలు బడుగు బలహీన వర్గాల కుల మతాలకు అతీతంగా సుపరి పరిపాలన చేసినాడు గోల్కొండ కేంద్రంలో 12 మందితో మొదలుపెట్టిన సైన్యం 30 వేల మందితో 8 సంవత్సరములు పాలించి 21 కోటలను నిర్మించాడు నాడు 1910లో సంవత్సర మోగులు సైన్యం చుట్టూ ముట్టినప్పుడు వారి చేతిలో బలి పశు కావద్దని పాపన్న చేతిలోని బల్లెం తీసుకొని ఆత్మ బలిదానం చేసుకున్నాడు వీరుడు ధీరుడు భారతదేశ ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న వారి ఆశయాలను కొనసాగిద్దాం గీత కార్మికుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అణగారిన వర్గాల కోసం కులాలకు మతాలకు అతీతంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని చిర్ర సుమన్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో తాబేటి రమేష్ గౌడ్,చిర్ర సాంబయ్య, చిర్ర రాజు గౌడ్,చల్లా వెంకట్ రెడ్డి,చిర్ర సత్యం,చిర్ర రాజేందర్,బొమ్మ రమేష్,చిర్ర చిరంజీవి,ఆరెల్లి సతీష్,చిర్ర అశోక్,రాపర్తి రాజేందర్,చిర్ర సంపత్,చిర్ర నాగరాజు,చిర్ర రామన్న గౌడ్,సూర ప్రమోద్, చిర్ర రాజేష్,బొమ్మెర వంశి కృష్ణ,చిర్ర నరేష్,ఆరెల్లి మనీష్,తేలుకుంట్ల సతీష్, రాజేష్,బూర శ్రీధర్,ఆట్టికం శ్రీనాథ్,మట్టెడ రాజు,మట్టెడ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డితో ఒరిగిందేమీ లేదు

(మొదటి తరువాయి)

గెలిపించడమే మా బాధ్యత అని వ్యాఖ్యలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం తుక్కుగూడలో కాంగ్రెస్ బహిరంగ సభ ఏర్పాటపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ..'సభకు 10 లక్షల మందిని తరలిస్తాం. ఏప్రిల్ ఎనిమిదో తేదీన నాంపల్లిలో ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉంటుంది. బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం. భువనగిరి, నల్లగొండలో ఖచ్చితంగా గెలుస్తాం. సికింద్రాబాద్‌లో కూడా దానం నాగేందర్‌ను గెలిపిస్తాం. దానం గెలుపు బాధ్యత మాదే. తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా ఈసారి గెలిచాం.

బీఆర్ఎస్ పార్టీది కుటుంబ పాలన. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలకు అర్థం లేదు. కేసీఆర్ చేసిన పాపాలకు వర్షాలు కూడా పడటం లేదు. కేసీఆర్ కేబుల్ బ్రిడ్జ్ వేసి హైదరాబాద్ అభివృద్ధి అంటున్నాడు. 40వేల కోట్లతో మూసి ప్రాజెక్ట్‌ను ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తాం. కేంద్రమంత్రిగా ఉండి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదు. ఎలాంటి అభివృద్ధి చేయలేదు. కిషన్ రెడ్డి మతాల మధ్య గొడవలు పెట్టి గెలవాలని చూస్తున్నాడు. అది సాధ్యం కాదు. కాంగ్రెస్ కచ్చితంగా 14 సీట్లు గెలుస్తుంది' అని కామెంట్స్ చేశారు. దానం నాగేందర్ మాట్లాడుతూ..'సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి కోమటిరెడ్డి ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాను. రాబోయే ఎన్నికల్లో నేను గెలవడానికి అందరి సహకారం కావాలి. తుక్కుగూడ సభ విజయవంతం చేయడానికి సమావేశమయ్యాం' అని వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి, ఏప్రిల్ 2: తుక్కుగూడలో ఈనెల 6న బహిరంగ సభకు కాంగ్రెస్ సన్నాహాలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యేలు, మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తుక్కుగూడలో బహిరంగ సభ ఏర్పాట్లపై సమావేశం అయ్యామని.. 10 లక్షల మందిని బహిరంగ సభకు తరలిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ ఎంపీగా నాగేందర్‌ను గెలిపించడమే తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. 8న నాంపల్లిలో ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉంటుందన్నారు. బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని.. భువనగిరి, నల్లగొండ ఖచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లో నాగేందర్‌ను కూడా గెలిపిస్తామన్నారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శించారు. కాంగ్రెస్ 10 ఏండ్లు అధికారంలో లేకున్నా ఈసారి గెలిచామన్నారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదని, అభివృద్ధి చేయలేదని అన్నారు. కిషన్ రెడ్డి మతాల మధ్య గొడవలు పెట్టి గెలవాలని చూస్తున్నారని.. అది సాధ్యం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 40 వేల కోట్లతో మూసీ ప్రాజెక్టును ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తామన్నారు. కేసీఆర్ కేబుల్ బ్రిడ్జ్ వేసి హైదరాబాద్ అభివృద్ధి అని అంటున్నారని.. హరీష్ రావు మాటలకు అర్థం లేదని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన పాపాలకు వర్షాలు పడటం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం..

**తరంగాలు వరంగల్,** నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తాను శాయసక్తుల కృషి చేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గం ఐదవ డివిజన్ లోని దాసరి వాడ ప్రాంతంలో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ



గత బిఆర్ఎస్ ప్రభు త్వం మాదిరిగా మాటలు చెప్పడం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నదని తెలిపారు. నియోజకవర్గ సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper

# పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

**-ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదు:ఎంపీ నామ**
**-ఎకరాకు రూ.25 వేలు పరిహారం చెల్లించాలి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పంట నష్టపోయిన రైతులకు సత్వరమే ఎకరాకు 25 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని , ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అదనంగా ఇస్తానన్న 500 రూపాయలు బోనస్ ను తక్షణమే ఇవ్వాలని, మంచినీటి ఎద్దడి లేకుండా సమస్యను పరిష్కరించాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరరావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ గౌతమ్ ను కలిసి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ తాగు , సాగునీటి ఎద్దడితో ప్రజలు, రైతులు అల్లాడిపోతున్నారని గతంలో ఎన్నడూ లేని దుస్థితి నేడు దాపురించిందని అన్నారు .సమస్యను పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, ఎంతటి పోరాటానికి అయినా సిద్ధమని నామ స్పష్టం చేశారు సాగునీరందక చేతికి వచ్చిన పంట ఎండిపోయిందని, వరి , మొక్కజొన్నకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని , ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఎంత నష్టం జరిగిందో అంచనా వేసి వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఎకరాకు రూ.25 000 చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు .బీఆర్ఎస్ ప్రతినిధి బృందం జిల్లా వ్యాప్తంగా పర్యటించి వరి, మొక్కజొన్న తదితర పంటలు బాగా నష్టపోయినట్లు అంచనా వేయడం జరిగిందని చెప్పారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని సత్వరమే రైతులకు పరిహారం చెల్లించే విషయంలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్టు ఈ సందర్భంగా నామ వెల్లడించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,పార్టీ జిల్లా అధ్యక్షులు ,ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , పార్టీ నాయకులు కొండబాల కోటేశ్వరావు , మదన్ లాల్, బెల్లం వేణు ,బాణాల వెంకటేశ్వరరావు, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి వెంకట రామారావు, జడ్పిటిసి తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతరావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు మంకెనరమేష్ ,రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రత్నాకర్ ,సర్పంచుల సంఘం నుంచి అధ్యక్షులు కన్నెబోయిన కుటుంబరావు , మండల నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని తహాసీల్దార్

**-అర్పణపల్లి మన్నెకుంటే చెరువు శిఖరము కబ్జా చేసిన సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు పై చర్యలు తీసుకోవడంలో కాలయాపన చేస్తున్న తాసిల్దార్**
**-పట్టింపు లేని రెవిన్యూ శాఖ, రెవిన్యూ అధికారుల్లో చలనమే లేదు.**
**-కేసముద్రం తహసీల్దార్, డిప్యూటీ తాసిల్దారుల మౌనం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో..?**
**-2020 సంవత్సరం లో భారీ రింగ్ బ్లాస్టింగ్,సిజ్ అయినా సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు కు అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరు.**





**తరంగాలు/కేసముద్రం/**

కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామం శివారులో ఉన్న సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు పక్కనే ఉన్న సర్వే నంబర్ 22లో మన్నెకుంట చెరువు శిఖరము ఎఫ్ టి ఎల్ బాపర్ జోన్ పరిధిలో క్రషర్ మిల్లు, చెరువు శిఖరం లో విద్యుత్ ట్రాన్స్ఫారం, బోరు బావి, అక్రమ బిల్డింగ్ నిర్మాణం చేసారని జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో అర్పణపల్లి గ్రామ యూవకుడు గంధం భరత్, రైతులు గంధం సంతోష్, సతీష్, మహిళా రైతు గంధం భారతమ్మ గ్రామ యూవకులు సరైన ఆధారాలతో పిర్యాదు చేయడం జరిగింది. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ కేసముద్రం తహసీల్దార్ కు చరవాణి లో సంప్రదించగా సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మరియు అదేవిధంగా రైతులకు ఇబ్బంది కలగవద్దని వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని వెంటనే కేసముద్రం తహసీల్దార్ సద్గురు స్టోన్ క్రష ర్ మిల్లు ను సర్వేయర్ తో పరిశీలన చేయగా ఇరిగేషన్ డి ఈ కుమారుస్వామి, కేసముద్రం తహసీల్దార్ కు మన్నెకుంట చెరువు శిఖరం ఎఫ్టిఎల్, బాపర్ జోన్, పరిధిలో అక్రమంగా బోర్, విద్యుత్ ట్రాన్స్ఫారం, అక్రమ బిల్డింగ్ నిర్మించారని వారి వాల్ట యాక్ట్ చట్టం 2002చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని నోటిస్ జారీ చేయడం జరిగిందని దాదాపుగా 3నెలలు అవుతున్న కేసముద్రం తహసీల్దార్ కు ఎన్ని సార్లు మోర పెట్టుకున్న పట్టికుకోవడం లేదని క్రషర్ పై ఫిర్యాదు చేసిన ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా రెవిన్యూ అధికారులు స్పందించి సద్గురు స్టోన్ క్రష ర్ మిల్లు ను సిజ్ చేయవలసిందిగా అర్పణపల్లి రైతులు కోరడమైనది కావున ఈ విషయం పై జిల్లా కలెక్టర్ స్పందించి అలసత్వం వహిస్తున్న రెవెన్యూ అధికారులపై



చర్య తీసుకోవాలని అర్పణ పెల్లి గ్రామ వాసులు వేడుకుంటున్నారు.



# సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన సిపి

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ప్రారంభించారు. రోజు రోజుకి పెరిగి పోతున్న సైబర్ నేరాలను నియంత్రించేందుకుగాను రాష్ట్ర పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధ్వర్యంలో రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగానే వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ కైమ్ పోలీస్ స్టేషన్‌ను ఎర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హజరయి ముందుగా సైబర్ పోలీస్ క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలో పండ్ల మొక్కను నాటారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో కల్సి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించి సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన తప్పనిసరిగా వుండాలని, సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడవద్దని, అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులతో తమ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకొవడం, అలాగే మీ సెల్‌ఫోన్లకు వచ్చే లింక్‌లను క్లిక్ చేయడం లాంటివి చేయవద్దని. ఇకపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరానికి సంబంధించి సైబర్ నేరగాళ్ళ చేతిలో ఏవరు మోసపోయిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్‌లోను ఫిర్యాదు చేయవచ్చని. ముఖ్యంగా సైబర్ బాధితులు సైబర్ మోసానికి గుర్తైన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని.



నూతనం ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్ నందు ఒక ఏసిపితో పాటు ఒక ఇన్స్‌స్పెక్టర్, ఇద్దరు చోప్పున ఎస్.ఐలు, హెడ్ కానిస్టేబుళు ళ, ఎనిమిది మంది కానిస్టేబుళ్ళు సైబర్ నియంత్రణతో పాటు,దర్యాప్తు విధులు నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్స్‌గా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సెల్‌ఫోన్‌తో పాటు సిమ్ కార్డులను అందజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్, అబ్దుల్‌బారీ, ట్రైనీ ఐపిఎస్ అధికారులు, అంకిత్, శుభంనాగ్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ఏసిపి విజయ్‌కుమార్, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్‌తో పాటు ఇతర విభాగాలకు చెందిన ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐలు, సిబ్బంది పాల్గోన్నారు.

# దిగజారుడు రాజకీయాల్లో దిట్ట చంద్రబాబు

**-పెన్షన్లు ఆపించి..మొసలి కన్నీరు**
**-బాధ్యత ఉండే నాయకుడు చేసే పనేనా**
**-మండిపడ్డ మంత్రి మేరుగ నాగార్జున**



**తరంగాలు-అమరావతి,**

పింఛన్లు ఆపించి తగుదునమ్మా అంటూ చంద్రబాబు మొసలి కన్నీరు కారుస్తున్నాడని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మేరుగ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు పరిస్థితి చూస్తుంటే ఎంతటికైనా దిగజారి రాజకీయాలు చేసి, రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచాలని చూస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. 'ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుపై బాధ్యతగా ఉండే రాజకీయ నాయకుడిలా చంద్రబాబు లేనే లేదు. స్వయాన ఆయన బంధువు నిమ్మగడ్డ రమేష్ అనే వ్యక్తిని పక్కన పెట్టుకుని వాలంటీర్ వ్యవస్థపై కుట్రలు చేశాడు. నిమ్మగడ్డ సర్వీసులో ఉన్నప్పుడు మాపై కుట్రలు కుతంత్రాలతో పనిచేశాడు. ఆయన ఎన్నికల కమిషనర్‌గా ఉన్నప్పుడు కూడా ప్రభుత్వానికి బద్ధ విరోధిలా పనిచేశారు. ఆయనే ఈ రోజు దేశంలోనే గొప్ప సంస్కరణగా నిలిచిన వాలంటీర్ వ్యవస్థపై కత్తి కట్టాడు. పేద ప్రజలు, నిస్సహాయులను ఆదుకోడానికి, సంక్షేమ కార్యక్రమాలను సక్రమమైన పద్ధతిలో చేరవేసే ఉద్దేశంతో వాలంటీర్ వ్యవస్థను సీఎం జగన్ పెట్టారు. అలాంటి వ్యవస్థను అపహాస్యం చేసే విధంగా పింఛన్లు పంచకూడదని నీ బంధువు ద్వారా కోర్టులకు, ఎన్నికల కమిషన్‌కు వెళ్లి ఆ వ్యవస్థను నిలిపేశావంటే ఎంత దిగజారావో అర్థం అవుతోంది. వాలంటీర్లు పింఛన్లు పంచకూడదని కేసులు వేయించి, తగుదునమ్మా అంటూ మళ్లీ పింఛన్లు పంచాలంటే సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నావు. రాష్ట్రంలో వాలంటీర్లు ఎలాంటి సర్వీసులు చేస్తున్నారో ప్రజలందరికీ తెలుసు. వాలంటీర్ వ్యవస్థను ఆపి రాజకీయంగా లబ్ధిపొందాలనేదే చంద్రబాబు ఆలోచన. ఏదో ఒక విధంగా గందరగోళం సృష్టించి లబ్ధిపొందాలనే ఆలోచనతోనే చంద్రబాబు ఈ తప్పుడు చర్యకు పాల్పడ్డాడు. ఈ రోజు పింఛన్లు రాక అనేక ఇబ్బందులు పడటానికి కారణం చంద్రబాబే.

# సముద్రంలో ఆరుగురు మత్స్యకారుల గల్లంతు




**తరంగాలు-విశాఖపట్నం,**

విశాఖపట్నం సముద్రంలో ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం ముక్కం గ్రామానికి చెందిన ఆరుగురు మత్స్యకారులు సోమవారం సాయంత్రం విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి దక్షిణ దిశగా గంగవరం వైపు చేపల వేటకు వెళ్లారు. వైజాగ్ హార్బర్ నుంచి బోట్‌లో వేటకు వెళ్లారు. రాత్రి గడిచినా వారు ఇంటికి చేరకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు మంగళవారం కోస్ట్‌గార్డు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఫిషింగ్ బోట్లు, కోస్ట్‌గార్డు సాయంతో మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గల్లంతైన మత్సకారుల స్వస్థలం విజయనగరం జిల్లా భోగాపురం మండలం ముక్కం గ్రామానికి చెందినవారిగా సమాచారం.

# గజ్వేల్‌లో హరీష్‌ను నిలదీసిన జనం

**-డబుల్ ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని నిరసన**



**తరంగాలు -సిద్దిపేట**

అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత బీఆర్ఎస్ నేతలపై ప్రజలకు తీవ్ర వ్యతిరేకత పెరుగుతోంది. లోక్ సభ ఎన్నికల్లో పోటీచేయాలంటేనే కొన్ని చోట్ల బీఆర్ఎస్ నేతలు వెనకడుగు వేస్తున్నారంటే అర్థం చేసుకోవచ్చు బీఆర్ఎస్ పై ఎంత వ్యతిరేకత కనిపిస్తోంది. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించాక చేవెళ్ల నుంచి రంజిత్ రెడ్డి, వరంగల్ నుంచి కడియం కావ్య తప్పుకుని కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. తజాగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మాజీ మంత్రి హరీశ్ రావుకు, మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట రామి రెడ్డికి నిరసన సెగ తగిలింది. ఇవాళ ఉదయం గజ్వేల్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో హరీష్ రావు ,మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. మీటింగ్ పూర్తయ్యాక బయటకు వస్తుండగా .. గజ్వేల్ లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు ఇంతవరకు ఇవ్వలేదని హరీష్ రావును , ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గేటు బయట అడ్డుకున్నారు లబ్దిదారులు. గజ్వేల్ ఆర్డిఓ అధికారితో మాట్లాడి డబుల్ బెడ్ రూంలు ఇప్పిస్తానని లబ్దిదారులకు హామీ ఇచ్చారు హరీశ్ రావు. మెదక్ ఎంపీగా బీఆర్ఎస్ నుంచి వెంకట రామిరెడ్డి, బీజేపీ నుంచి రఘునందన్ రావు, కాంగ్రెస్ నుంచి నీలం మధు పోటీచేస్తున్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

# వెటనే పెన్షన్ల పంపిణీ చేయండి

**-సీఎస్‌కు ఫోన్ చేసిన టిడిపి అధినేత బాబు**

**తరంగాలు-అమరావతి,**

రాష్ట్రంలో తక్షణమే ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు మంగళవారం సీఎస్‌కు టీడీపీ అధినేత ఫోన్ చేశారు. పెన్షన్ల పంపిణీపై ఎన్నికల సంఘం ఎటువంటి ఆంక్షలు పెట్టలేదన్న విషయాన్ని ప్రస్తావించారు. వృద్దులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారి ఇంటి వద్దనే పింఛను పంపిణీ చేయాల్సిన అసవరం ఉందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా వెంటనే పెన్షన్ పంపిణీ చేపట్టాలని వినతి చేశారు. ఎండల సమయంలో లబ్దిదారులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ప్రధాన కార్యదర్శికి టీడీపీ అధినేత వివరించారు. సచివాలయం సిబ్బంది, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేపట్టలన్నారు. ఏ ఒక్క లబ్దిదారుడికీ ఇబ్బంది లేకుండా వెంటనే పంపిణీ ప్రక్రియను చేపట్టాలని చంద్రబాబు ఫోన్‌లో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనాతోనూ చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. పెన్షన్‌ల విషయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసేలా ప్రభుత్వానికి వెంటనే ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్రం ఎన్నికల ప్రధాన అధికారిని కోరారు. పెన్షన్‌ల విషయంలో వైసీపీ నేతలు, మంత్రులు చేస్తున్న తప్పుడు ప్రచారంపైనా చర్యలు తీసుకోవాలి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వినతి చేశారు.

# ఎపిలో స్కూళ్లకు 24 నుంచి వేసవి సెలవులు

**-జూన్ 13 వరకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం**



**తరంగాలు-అమరావతి,**

ఏపీలో ఎండలు మండుతున్నాయి. దీంతో ఏపీ ప్రభుత్వం స్కూళ్లకు వేసవి సెలవులు ప్రకటించేసింది. ఏప్రిల్ 24 నుంచి పాఠశాలలకు సెలవులు ప్రారంభం కానున్నాయి. జూన్ 13 వరకూ అంటే 50 రోజుల పాటు పాఠశాలలకు ప్రభుత్వం సెలవులను ప్రకటించింది. మార్చి 18 నుంచి ఏపీ ప్రభుత్వం ఎండల కారణంగా ఒంటిపూట బడులను ప్రకటించింది. అప్పటి నుంచి ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఒంటిపూట ఒడులు నిర్వహిస్తున్నారు. కాగా.. ఏపీ వ్యాప్తంగా ఏప్రిల్ 23 నాటికి అన్ని తరగతుల విద్యార్థులకు పరీక్షలు పూర్తి చేసి.. 24 నుంచి వేసవి సెలవులు ఇవ్వనున్నారు.

# కాజీపేటలో ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి

**-తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన పాపన్న**
**-రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పెద్ది వెంకటనారాయణగౌడ్**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించింది సర్ధార్ సర్వాయి పాపన్న అని రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కాజీపేట చౌరస్తాలో బహుజన రాజ్య స్థాపకుడు సర్ధార్ సర్వాయి పాపన్న 314 వర్ధంతి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పల్లగాని అమ్మయ్య అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు పెద్ది నారాయణ గౌడ్,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ మాట్లాడుతూ బహుజన రాజ్యం విజయం సాధించినవారి గురించి రాయబడిందే చరిత్ర అయ్యిందని, క్షత్రియ రాజులు,అగ్రవర్ణ భూస్వామ్య కులాలవారు వారి ఎదుగుదలకు చేసే ఆక్రమణలు, దోపిడీలు,లూటీలను చరిత్ర గొప్ప పోరాటాలుగా,వారిని పోరాట యోధులుగా చిత్రీకరించిందని,వారి ఆధిపత్యాన్ని ఎదిరించిన సర్వాయి పాపన్నను దోపిడీ దొంగగా చిత్రీకరించిందన్నారు.దుర్గములు నిర్మించి,దుర్గములను



సాధించి రాజ్యమును విస్తరించుకొన ప్రయత్నించినవాడు దొర గాక దొంగ యెట్లగును అని ప్రశ్నించిన మల్లంపల్లి సోమశేఖర శర్మ కోణంలో పాపన్న చరిత్రను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాపన్న తన 59 సంవత్సరాల కాలంలో ఖిలాషాపురం,షాపురం, కొలనుపాక,భువనగిరి ప్రాంతాలను ఆధారం చేసుకొని గోల్కొండ కోటను ఆక్రమించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన పోరాట వీరుడు. భూస్వామ్య, బానిసత్వ ప్రభుత్వాలను ప్రత్యామ్నాయ సమాంతర బహుజన రాజ్యాన్ని ఈ గడ్డ మీద ఏర్పాటు చేసిన వీరుడి చరిత్రను ఆధిపత్య కులాల చరిత్రకారులు మట్టిలో కప్పేశారని అన్నారు. అనంతరం గౌని సాంబయ్య, శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ మాట్లాడుతూ.. విజేతలు మాత్రమే నిర్మించిన చరిత్రను పరాజితుల కోణం నుండి పునర్నిర్మాణం చేసుకోవాలి. అధిపత్య కులాలవారు బహుజనులను అణగదొక్కుతున్న17 వ శతాబ్దంలోనే పాపన్న సైన్యాన్ని తయారు చేసుకున్నాడని, అతని నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ నేటి తరం నేర్చుకోవాలన్నారు. సబ్బండ వర్గాలను ఏకం చేసి 1675 సంవత్సరంలో మొదలైన పోరాటం సర్వాయిపేట,మొఘల్ అనుయాయులు, ఫౌజీదారుల నుంచి కొల్లగొట్టిన ధనంతో 12 ఎకరాల విస్తీర్ణంలో శత్రు దుర్భేధ్యమైన కోటను నిర్మించుకున్నాడు. సర్వాయిపేట కేంద్రంగా రాజ్య విస్తరణ మెదలుపెట్టి ,1698 తాడికొండ లో 50 ఎకరాల విస్తీర్ణంలో నాలుగు బురుజులతో బలమైన కోటను నిర్మించాడని తెలిపారు.షాపురం కోటను 1700 సంవత్సరంలో మొదలుపెట్టి 1705 వరకు నిర్మించినట్టుగా తెలుస్తున్నది. భువనగిరి,భైరాన్‌పల్లి,హుస్నాబాద్ ప్రాంతాలలో రక్షణ స్థావరాలను ఏర్పాటు చేసుకొని పాపన్న 25 సంవత్సరాల కాలం పాటు యుద్ధాలు, పోరాటాలలో మునిగి తేలాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షుడు మోడెం రాజేందర్ గౌడ్, బైరి ప్రభాకర్ గౌడ్,పల్లగాని అమ్మయ్య గౌడ్,ముంజ వెంకట్రాజ్యం గౌడ్,మాచర్ల క్రాంతి కుమార్ గౌడ్,మోడెం సదానందం గౌడ్,తాళ్లపల్లి శ్యామ్ గౌడ్, మారగోని విజేందర్ గౌడ్,బుంగాని రాజేంద్రప్రసాద్ గౌడ్,పల్లగాని శ్రీరాములు,తిప్పిరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలి

**-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి ఎన్ ఈ పి 20 20 ని రద్దు చేయాలి**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

అట్టహాసంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా రెండవ మహాసభలుపెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి అన్నారుఈరోజు కాకతీయ యూనివర్సిటీ లోని బొటని సెమినార్ హాల్ లక్ష్మీనారాయణ ప్రాంగణం లో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా రెండవ మహాసభలు అట్టహాసంగా జరిగాయి ఈ మహాసభకు ముఖ్య అతి థిగా హాజరైన ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ రీసెర్చ్ స్కాలర్ ఆర్ ఎల్ మూర్తి మాట్లాడుతూ అశాస్త్రీయంగా ఉన్నటువంటి ఎన్ ఈ పీ 20 20 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు అట్టడుగు వర్గాలకు విద్యను అందని ద్రాక్షగా మార్చడమే నూతన జాతీయ విద్యా విధానం అందులో భాగంగానే విచ్చలవిడిగా ప్రైవేట్ యూనివర్సిటీలను దేశంలోకి అనుమతిస్తు న్నాయని





ప్రాథమిక స్థాయి నుండి ప్రైవేటీకరణకు ఎన్ఈపి పూనుకుందని విమర్శించారు ఎస్సీ ఎస్టీ అభివృద్ధికి పరిశోధనకు నిధులు కోత కోయడంలోనే బిజెపి దళిత ఆదివాసి ప్రజలు విద్యార్థి వ్యతిరేకం ముసుకు తొలగిపోయిందని విమర్శించారు రాజ్యాం గం విలువలకు అతీతంగా ప్రపంచ బ్యాంకు ఎజెండా లో భాగంగా నడిచే మార్కెట్ ఓరియంటల్ కోర్సులను నూతన విద్యా విధానాన్ని సరళీకరించడాన్ని ఇప్పటి కైనా కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు అలాగే కాకతీయ యూనివర్సిటీ ప్రైవేట్ కాంట్రాక్ట్ లెక్చ రర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోతు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పొలిటికల్ సైన్స్ బోర్డ్ ఆఫ్ స్టడీ చైర్మన్ గడ్డం కృష్ణ గారు హాజరై మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రాథమిక హక్కు అయినా చదువును మార్కెట్ పరం చేయడాన్ని కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని నిరంతర ప్రతిఘటన విద్యార్థి ఉద్యమాలే సమస్యల పరిష్కారానికి సమా జాభివృద్ధికి తోడ్పడుతాయని అన్నారు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక, 19 మంది తో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా స్టాలిన్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులుగా బొచ్చు కళ్యాణ్,పరిమళ అనూష,సహాయ కార్యదర్శిగా ఇస్మాయిల్, సాయికిరణ్ కమిటీ సభ్యులుగా అబ్బ బోని అరుణ్ కుమార్,హే మంత్,అక్రమ్,మడికొండ ప్రశాంత్, సిద్ధార్థ,బొచ్చు ఈశ్వర్,శిరీష,ప్రవళిక,రాధిక,సాయి, చరణ్,నితిన్ తదితరులు పాల్గొన్నారు

# కరువుపై బిఆర్ఎస్ ఎన్నికల రాజకీయం

పార్లమెంటు ఎన్నికల ప్రచారం ఇప్పుడు కరువు, రైతుల చుట్టూ తిరుగుతుంది.తెలంగాణలోని పలు జిల్లాల్లో కరువు కోరలు చాస్తోంది. చాలా ప్రాంతాల్లో రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు అడుగంటుతుండటంతో పంటలపై ప్రభావం పడుతోంది. కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ..విపక్ష బిఆర్ఎస్ ప్రచారం మొదలు పెట్టింది. ఓ వైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సీరియస్‌గా దర్యాప్తు సాగుతోంది. అందులో కెసిఆర్, కెటిఆర్‌ల పేర్లు ఉన్నాయంటూ లీకులు వస్తున్నాయి. ఈ క్రమంలో తమ పాపాలను పక్కన పెట్టి ప్రజల దృష్టి మళ్లించడానికి, ఎన్నికల్లో లబ్ది పొందడానికి బిఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. తెలంగ్శాణలోనే కాదు..దేశం యావత్తూ కరువుతో అల్లాడుతోంది. కర్నాటకలో మంచినీటికి అల్లాడుతున్నారు. మేడిగడ్డ కుంగిపోవడంతో అందులో నీళ్లు నింపడానికి లేకుండా పోయింది. ఈ క్రమంలో కాళేశ్వరం అవినీతిపైనా, మేడిగడ్డ కుంగుబాటుపైనా విచారణ సాగుతోంది. దీనినుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కరువు కలిసి వచ్చిందన్న సంతోషంలో బిఆర్ఎస్ ఉంది. దీనికితోడు పార్టీలో ఉన్న నేతలు జంప్ అవుతున్నారు. టిక్కెట్ ఇచ్చినా మాకొద్దీ టిక్కెట్ అంటూ జారుకుంటున్నారు. ఈ స్థితిలో బిఆర్ఎస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది. అందుకే పార్టీ మారిన వారిని చిల్లరగాళ్లు అంటూ విమర్శలు అందుకుంది. కరువు వస్తే నీళ్లు ఇవ్వడం లేదని, విద్యుత్ రావడం లేదనే పసలేని వాదనతో ప్రజల ముందుకు కెసిఆర్ ఆయన పరివారం బయలుదేరింది. ఇప్పుడు పంట చేతికి రావడంతో పాటు కొన్ని ప్రాంతాలలో పంటలు ఎండి పోయాయి. ఈఅంశాన్ని తెరపైకి తీసుకు వచ్చి కాంగ్రెస్‌కు అంటగట్టాలని బిఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. ఇప్పటికే ముఖ్యనేతలు ఎండిన పంటపొలాలను పరిశీలించారు. మాజీ సియం కెసిఆర్ మొన్నటికి మొన్న ఎండిన పంటపొలాలను పరిశీలించారు. అయితే నానా పాపాలు చేసిన బిఆర్ఎస్ తీరుపై అధికార పార్టీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది.ఎందుకంటే ఇప్పటికే లోకసభ ఎన్నికల వేడి మొదలైంది.. నామినేషన్లకు గడువు రాకున్నా నేతలు తమ ప్రచార అస్త్రాలన్నీ బయటికి తీస్తున్నారు. ఇప్పుడు పలు ప్రాంతాలలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. మరో పదిహేను రోజులలో



పంటలు చేతికి రానున్నాయి. అయితే కండ్ల ముందే ఈ సమస్య ఉండడంతో దీనిపైనే బిఆర్ఎస్ నేతలు దృష్టి పెట్టాయి. దీనిని ఓ సమస్యగా చేస్తే రాజకీయ లబ్ది పొందవచ్చన్న దురాలోచనలో ఆ పార్టీ ఉంది. బిజెపి ,బిఅర్ఎస్ పార్టీల నేతలు ఎండిన పంటపోలాలని పరిశీలించారు. ఈ రెండు పార్టీలు కూడా సాగునీటి సమస్యపై అందోళనలు నిర్వహించాయి. ఇప్పుడు రైతు సమస్యలపై మరింత ఫోకస్ పెట్టారు బిఅర్ఎస్ అధినేత, మాజీ సియం కెసిఅర్ ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో పరిశీలనకి వెళ్తున్నారు. తొలివిడత జనగామ, సూర్యాపేట పర్యటనలు ముగియడంతో.. ఈనెల 5న కరీంనగర్ లోక్‌సభ పరిధిలో వేములవాడ, సిరిసిల్ల, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎండిపోయిన పంటపోలాలను పరిశీలించ నున్నారు. ఈ రెండు పార్టీలు రైతుల సమస్యల అధారంగానే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. 10 రోజులలో వరి ధాన్యం ఐకెపి సెంటర్లకి రావడం, అమ్మడం లాంటి కార్యక్రమాలు కొనసాగుతాయి. అయితే అదనంగా క్వింటాల్‌కి రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరెండు పార్టీలు గళం విప్పుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలకి ధీటుగానే అధికార పార్టీ సమాధానం చెబుతుంది. గత సంవత్సరం సరియైన వర్షాలు లేకపోవడం, వేగంగా ప్రాజెక్టుల్లో నీటి మట్టం తగ్గిపోవడం కారణంగా కరువు ఏర్పడిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల వేళా ప్రతిపక్ష పార్టీలు రైతు సమస్యలపైనా మాట్లాడుతున్నాయని చెబుతున్నారు.గత ప్రభుత్వం కారణంగానే రైతు సమస్యలు మరింత పెరిగాయని కాంగ్రెస్ నేతలు తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఈ మూడు పార్టీలు రైతుల వైపే చూస్తున్నారు. అయితే రాష్ట్రంలో కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఇటీవలే విమర్శించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పొలంబాట కార్యక్రమంలో పాల్గొన్న కేసీఆర్.. ఇది వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని మండిపడ్డారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోవడానికి, కరెంటు లో వోల్టేజ్ సరఫరాకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేసీఆర్ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటే ముందు ఎనిమిదేండ్లు తాము ఇవ్వగలిగినప్పుడు కరెంటు ఇప్పుడెట్ల మాయమైందని కేసీఆర్ ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు మిషన్ భగీరథతో నీళ్లు అందించామని.. ఇప్పుడు మళ్లీ ఖాళీ బిందెలు కనిపిస్తున్నాయని కేసీఆర్ ఆరోపించారు. ట్యాంకర్లు రావాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కరెంట్ వస్తూ పోతోంది కాబట్టే మోటార్లు కాలిపోతున్నాయన్నాయంటూ పేర్కొన్నారు. అసమర్థ కాంగ్రెస్ తెచ్చిన కరువంటూ కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలకు కౌంటరిచ్చారు తెలంగాణ మంత్రులు. కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమే అని.. ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. పదేండ్లుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యమే ప్రస్తుత పరిస్థితులకు కారణమన్నారు. అధికార, విపక్ష నేతల విమర్శలెలా ఉన్నా ప్రస్తుతం తెలంగాణలో భూగర్భజల మట్టం రోజురోజుకీ దిగజారుతూ గతేడాది కంటే మరింత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. దీనికి విరుగుడు కనిపెట్టాలి. వాననీటిని ఒడిసి పట్టే చర్యలకు పూనుకోవాలి. చెరువును పూడికతీసి పునరుద్దరించాలి. మిషన్ భగీరథ పేరుతో చెరువుల పూడికతీత పనులు ఉత్తిదే అని తేలింది. అది విచారించి దానిని తిరిగి చేపట్టాలి. శ్రీరాంసాగర్‌లో నీటిమట్టం పూర్తిగా తగ్గినందున పూడికత ఎత్తే పనిచేయాలి. దీనివల్ల వచ్చే వర్షాకాలంలో నీటి నిల్వలు పెంచుకునే అవకాశం ఉంటుంది. ఈ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎండాకాలం పనులకు పూనుకోవాలి.

# లోక్‌సభలో బిఆర్ఎస్‌తోనే మా పోటి

**-వరంగల్‌లో బిజెపికి అడ్రస్ లేదు**
**-అందరినీ కలుపుకుని వెళతాను**
**-లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య వెల్లడి**

**తరంగాలు-వరంగల్,**



లోక్‌సభ ఎన్నికల్లో తమకు బీఆర్ఎస్‌తోనే పోటీ అని, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పోటీలోనే లేదని, బీఆర్ఎస్ ఆరోపణలను పట్టించుకోమని వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ.. తనకు ఎంపీ టికెట్ రావడంపై కాంగ్రెస్‌లో ఎలాంటి అసంతృప్తి లేదని.. ఎన్నికల్లో అందరినీ కలుపుకుని వెళ్తామని స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్యం, విద్యపై దృష్టి పెడతామని, వరంగల్ సమస్యలపై పోరాడతామని కావ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యను వరంగల్ అభ్యర్థిగా నిర్ణయించింది. సోమవారం జరిగిన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఆమె పేరును ఖరారు చేశారు. మొత్తం నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండగా.. కేవలం వరంగల్‌కు మాత్రమే ఖరారు చేసి మరో 3 స్థానాలను పెండింగ్‌లో పెట్టారు. కడియం కావ్య తొలుత వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపిక కాగా, ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు ఆ పార్టీకి ప్రతికూలంగా మారడంతో పోటీ నుంచి విరమించుకుని తండ్రితోపాటు కాంగ్రెస్‌లో చేరారు. కాగా.. కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఖమ్మం నుంచి రెడ్డి వర్గానికి చెందిన నేతను ఎంపిక చేస్తే.. కరీంనగర్ నుంచి బీసీ వర్గానికి చెందిన నేతను బరిలోకి దించే అవకాశాలున్నాయి. అయితే కరీంనగర్ నుంచి ఇప్పటివరకూ చర్చకు వచ్చిన బీసీ, రెడ్డి, వెలమ సామాజికవర్గాల నేతల పేర్లను సీఈసీ భేటీలో నేతలు తిరస్కరించినట్లు సమాచారం. దీంతో ఆ స్థానానికి బీసీ అభ్యర్థిని ఎంపిక చేసి గెలిపించే బాధ్యతను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అప్పజెప్పాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కరీంనగర్‌కు బీసీ అభ్యర్థి ఖరారైతే.. ఖమ్మం నుంచి రెడ్డి సామాజికవర్గం నేతను అభ్యర్థిగా ఖరారు చేయడం ఖాయమని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఖమ్మం రేసు నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తన భార్య నందిని పేరును ఉపసంహరించుకున్నట్లు తెలిసింది. ఈ రీత్యా ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డినే ఖరారు చేసే అవకాశాలు లేకపోలేదని పార్టీ వర్గాలు తెలిపాయి.



## గీతగోవిందంలా బ్లాక్‌బ్లస్టర్ కావాలి
# ఫ్యామిలీ స్టార్ మూవీ ప్రీరిలీజ్ వేడుకల్లో దిల్ రాజు


విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా మరో నాలుగు రోజుల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ , నిర్మాత దిల్ రాజు, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పాల్గొన్నారు. 'ఫ్యామిలీ స్టార్' సినిమా హైలైట్స్ ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. ఫ్యామిలీ స్టార్ సినిమా విషయంలో ప్రతి అంశం పాజిటివ్ గా కనిపిస్తోంది. పాటలు, ట్రైలర్ మీరు చూశారు మీ అందరికీ నచ్చింది. అందుకే మీలోనూ ఆ హ్యాపీనెస్ కనిపిస్తోంది. పరశురామ్ ఈ కథ చెప్పగానే అందులోని పాయింట్ నన్ను ఎగ్జైట్ చేసింది. స్టోరీని డెవలప్ చేశాక మేమంతా ఇంప్రెస్ అయ్యాం. విజయ్, పరశురామ్ కలిసి గీత గోవిందం లాంటి బ్లాక్ బస్టర్ చేశారు. ఈ సినిమా కూడా వాళ్ల కాంబినేషన్ లో సక్సెస్ అవుతుందనే నమ్మకం ఏర్పడింది. ఫ్యామిలీ స్టార్ కు విజయ్ క్యారెక్టరైజేషన్ వెన్నెముక లాంటిది. విజయ్ నవ్విస్తాడు, ఏడిపిస్తాడు, ఫైట్ చేస్తాడు, ఫ్యామిలీ కోసం ఆలోచిస్తాడు, అమ్మాయిని ప్రేమిస్తాడు, ఆమెను ద్వేషిస్తాడు, రొమాన్స్ చేస్తాడు..ఇలా అన్ని షేడ్స్ హీరో క్యారెక్టర్ లో ఉన్నాయి. విజయ్ ఈ సినిమాలో 360 డిగ్రీస్ క్యారెక్టర్ చేశాడని చెప్పవచ్చు. ఇది కేవలం ఫ్యామిలీ స్టోరీ మాత్రమే కాదు లవ్ స్టోరీ కూడా ఉంటుంది. 30 పర్సెంట్ ఫ్యామిలీ స్టోరీ, 70 పర్సెంట్ లవ్ స్టోరీ ఉంటుంది. మృణాల్ లక్కీ హీరోయిన్. సీతారామం, హాయ్ నాన్న సక్సెస్ తర్వాత ఫ్యామిలీ స్టార్ తో ఆమె హ్యాట్రిక్ అందుకోబోతోంది. దర్శకుడు పరశురామ్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడుతున్నాడు. ఇప్పుడు కూడా డబ్బింగ్, మిక్సింగ్ వర్క్ చేయిస్తున్నాడు. మా సంస్థలో విజయ్ తో తను చేస్తున్న సినిమాను సక్సెస్ చేయాలనే తపన పరశురామ్ లో ఉంది. ఈ సినిమాకు పనిచేసిన టెక్నికల్ టీమ్ కూడా ఎంతో ఇన్వాల్వ్ అయ్యింది. సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, ఎడిటర్ మార్తాండ్ వెంకటేష్, ఆర్ట్ ఏఎస్ ప్రకాష్, మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుందర్..ఇలా వీళ్లంతా తమ బెస్ట్ ఇచ్చారు. మా సంస్థలో ఎన్నో ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ వచ్చాయి. ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ విషయంలో నా గురి తప్పలేదు. ఒక్క శ్రీనివాస కల్యాణం సినిమా మాత్రమే అనుకున్నంత ఫలితం రాలేదు. మన ఇండియన్ కల్చర్ లోనే ఫ్యామిలీ అంటే మనకొక విడదీయని అనుబంధం ఉంటుంది. అలాంటి కుటుంబానికి తను అండగా నిలబడి అభివృద్ధిలోకి తీసుకొచ్చేవారు ఎందరో ఉంటారు. అలాంటి వారంతా ఫ్యామిలీస్టార్స్ అని చెప్పడమే ఈ సినిమా ఉద్దేశం. అమెరికా లాగ మనం పదహారేళ్లకు పిల్లల్ని వారి దారిన వారిని వదిలేయం. రెండు మూడు తరాలు కలిసి ఉంటాయి. ఆ ఫ్యామిలీ వ్యాల్యూస్ ఈ సినిమాలో కనిపిస్తాయి. ఏప్రిల్ 5 నాకు ఎంతో స్పెషల్. ఆ రోజుతో దిల్ సినిమా రిలీజ్ తో నేను రాజు నుంచి దిల్ రాజు అయ్యాను. అప్పటి నుంచి మొన్నటి బలగం సినిమా వరకు మీరూ, ప్రేక్షకులూ ఎంతో సపోర్ట్ చేశారు. ఆ సపోర్ట్ ఇకపైనా కొనసాగాలి. మీడియా మిత్రులు వారి కుటుంబ సభ్యులతో ఒక గెట్ టు గెదర్ ఏర్పాటు చేస్తున్నాం. అలాగే మీడియా మిత్రుల ఫ్యామిలీస్ కోసం ఫ్యామిలీ స్టార్ స్పెషల్ షో అరేంజ్ చేస్తున్నాం. సినిమా ప్రమోషన్ లో భాగంగా ఎనర్జిటిక్ గా పాటలు పాడుతున్నా, డ్యాన్సులు చేస్తున్నా. అంతేగానీ స్క్రీన్ మీద నటించే ఆలోచన లేదు. విజయ్ హీరోగా మా సంస్థలో ఓ భారీ పాన్ ఇండియా మూవీ ఉంటుంది. దానికి స్క్రిప్ట్ రెడీ అయ్యింది. ప్రీ ప్రొడక్షన్ వర్క్ కు టైమ్ పట్టేలా ఉంది. అదంతా పూర్తయ్యాక ఆ మూవీ తప్పకుండా సెట్స్ మీదకు తీసుకెళ్తాం. విజయ్ ప్రొడ్యూసర్స్ గురించి ఆలోచించే హీరో.

# కిరణ్ అబ్బవరంతో హనుమాన్ ఏకర్స్ మూవీ



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరంకు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఆయన హీరోగా వచ్చిన గత సినిమాలేవి ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. చివరగా ఆయన హీరోగా వచ్చిన మూవీ రూల్స్ రంజన్. తమిళ దర్శకుడు జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. నిజానికి ఈ సినిమాపై చాలా ఆశలే పెట్టుకున్నాడు కిరణ్ కానీ, రిజల్ట్ మాత్రం మారలేదు. ఈ సినిమా విడుదలై ఆరు నెలలు గడుస్తున్నా మరో సినిమాను ప్రకటించలేదు కిరణ్. అయితే తాజాగా కిరణ్ అబ్బవరం సినిమా గురించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హనుమాన్ మేకర్స్ అప్పట్లో కిరణ్ అబ్బవరంతో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నారనే వార్తలు వైరల్ అయ్యాయి. ప్రీ ఇండిపెండెన్స్ బ్యాక్డ్రాప్ లో రానున్న ఈ సినిమాను భారీ తెరకెక్కించనున్నారు అనే టాక్ నడిచింది. కానీ, ఈ ప్రాజెక్టుపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈ సినిమా ఉంటుందా? ఉండదా? అనే అనుమానాలు తలెత్తుతు న్నాయి. ఇక హనుమాన్ మేకర్స్ విషయానికి వస్తే.. ప్రస్తుతం వారి చేతుల్లో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వాటిలో హనుమాన్ సీక్వెల్ జై హనుమాన్, అధీర సినిమాలు ఉన్నాయి.

# కొత్త లుక్స్‌లో మహేశ్ బాబు
## రాజమౌళి సినిమా కోసమేనా అంటూ కామెంట్స్




సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సెలబ్రిటీల్లో స్టార్ హీరో మహేశ్ బాబు ఒకరు. తాజాగా ఆయన షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇటీవలే 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన ప్రస్తుతం తదుపరి సినిమా షూట్ కోసం సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే స్టైలిష్ లుక్‌లో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. వాటిని చూసిన ఫ్యాన్స్ రాజమౌళి సినిమా కోసమేనా ఈ లుక్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. దీంతో ఎస్ఎస్ఎంబి 29 హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లోకి వచ్చింది. మరోవైపు మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో వార్త కూడా షేర్ అవుతోంది. దీనికి రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ కథను అందిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. 'నాకు, రాజమౌళికి దక్షిణాఫ్రికా రచయిత విల్బర్ స్మిత్ నవలలు చాలా ఇష్టం. ఆయన రాసిన చాలా పుస్తకాలు చదివాం. వాటి ఆధారంగా ఈ సినిమా స్క్రిప్ట్‌లో కొన్ని సన్నివేశాలు రాశాం' అని అన్నారు. దీంతో మహేశ్ ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. యాక్షన్ మూవీ కావడంతో ఈ సినిమాకు ఎక్కువ రోజులు ప్రీ-ప్రొడక్షన్ వర్క్ చేస్తోన్నారు. సినిమా కథకు తగినవిధంగా పాత్రలు, వాటి స్కెచ్‌లను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే కథా నేపథ్యానికి సంబంధించిన సెట్స్ డిజైన్ పైనా కసరత్తు చేస్తున్నట్లు టాక్. ఇక ఈ సినిమాలో మహేశ్ ఎనిమిది లుక్స్‌లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వాటికి సంబంధించి స్కెచ్‌లు పూర్తయ్యాయని సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌కు 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. గుంటూరు కారం'చిత్రంతో అలరించిన సూపర్‌స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళితో 29 సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే మహేష్‌పై ఫొటో షూట్ కూడా జరిగింది. త్వరలో షూటింగ్ మొదలవుతుందని ఇటీవల మహేశ్ ఓ వేదికపై వెల్లడించారు. చిత్రీకరణ కోసం ఎ÷-జగ్గైటింగ్‌గా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. తాజాగా మహేష్ లేటెస్ట్ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. ట్రెండీ లుక్‌లో మహేష్ ఆకట్టుకుంటు న్నారు. రాజమౌళి సినిమా కోసం మహేష్ వర్కౌట్స్ చేస్తున్నారు. అలాగే రాజమౌళి స్క్రిప్ట్ ÷నైల్ చేయడంతోపాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేస్తున్నారు. ఆర్టిస్టులను ఫైనల్ చేసే పనిలో ఉన్నారు.. ఇక రెండు మూడు నెలల్లో షూటింగ్ పనులు మొదలయ్యే అవకాశాలున్నాయి.

## షూటింగ్‌లో జాయిన్ అయిన
# శృతిహాసన్



సలార్ పార్టు 1 సినిమాతో సూపర్ హిట్ బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకుంది శృతిహాసన్ . ఇటీవలే స్టార్ డైరెక్టర్ లోకేశ కనగరాజ్‌తో మ్యూజిక్ వీడియో కూడా చేయగా.. నెట్టింట వ్యూస్ రాబడుతోంది. తాజాగా ఈ భామ తన అప్‌కమింగ్ సినిమా చెన్నై స్టోరీస్ కు సంబంధించిన అప్‌డేట్ అందించి మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. విజేత పిలిప్ జాన్ దర్శకత్వం వహిస్తున్న చెన్నై స్టోరీస్ ది ఆరేంజ్‌మెంట్స్ ఆఫ్ లవ్ ఇండియన్ అడాప్షన్‌గా రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతుంది. తాజాగా ఈ మూవీ సెట్స్‌లో జాయిన్ అయింది శృతిహాసన్. ఇదే విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అందరితో షేర్ చేసుకుంది. వేల్స్ అండ్ ఇండియా బ్యాక్ డ్రాప్స్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్టులో వివేక్ కర్ల, నిమ్మి హరస్ గమ, సహన వాసుదేవన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో శృతిహాసన్ అను అనే ప్రైవేట్ డిటెక్టివ్ గా కనిపించనుందని సమాచారం. బ్రిటీష్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ యూకే గ్లోబల్ స్క్రీన్ ఫండ్ సహకారంతో గురు ఫిలిమ్స్, రిపిల్ వరల్డ్ పిక్చర్స్, లె లె ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ముందుగా ఈ ప్రాజెక్ట్‌లో లీడ్ రోల్‌లో సమంతను అనుకున్నారు..కానీ ఆమె స్థానంలో శృతిహాసన్ రీప్లేస్ చేసినట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం.

# మాస్ జాతర షురూ..




ముందుగా చెప్పినట్టే ఇవాళ సాయంత్రం 4:05 గంటలకు మాస్ జాతర షురూ అంటూ టీజర్ డేట్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 8న అల్లు అర్జున్ బర్త్‌డే సందర్భంగా చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ పుష్పరాజ్ కాలి పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ ప్రకటనతో బన్నీ ఫ్యాన్స్ తెగ ఖుషీ అవుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ తెరకెక్కిస్తున్న సీక్వెల్ ప్రాజెక్టులో కన్నడ భామ రష్మిక మందన్నామరోసారి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. శ్రీవల్లిగా డీగ్లామరైజ్‌డ్ రోల్‌లో కనిపించనుంది . పార్టు 2లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మరోసారి ఫస్ట్ పార్టును మించిపోయేలా అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేస్తున్నట్టు ఇన్ సైడ్ టాక్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ మూవీ పుష్ప.. ది రూల్ సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు



# సినీ రచయిత రామకృష్ణ కన్నుమూత

పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సినీ రచయిత శ్రీ రామకృష్ణ (74) కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న రామకృష్ణ ఆరోగ్య క్షీణించడంతో సోమవారం రాత్రి 8 గంటలకు తేనాపేటలోని అపోలో హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారు. ఆయన స్వస్థలం గుంటూరు జిల్లా తెనాలి. 50 ఏళ్ల కిందట చెన్నైలో స్థిరపడ్డారు. ఆయనకు భార్య స్వాతి, కుమారుడు గౌతమ్ ఉన్నారు. తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు తెలుగు డబ్బింగ్ చెప్పే గాయకుడు మనోను ఆయనకు పరిచయం చేసింది శ్రీరామకృష్ణే. 300 చిత్రాలకు పైగా డబ్బింగ్ రచయితగా పనిచేశారు. గతంలో బొంబాయి, జెంటిల్‌మెన్, చంద్రముఖి తదితర 300 చిత్రాలకు పైగా అనువాద రచయితగా పనిచేసిన శ్రీ రామకృష్ణ బాలమురళీ ఎంఏ, సమాజంలో స్త్రీ చిత్రాలకు దర్శకత్వం వహించారు. దర్శకులు మణిరత్నం, శంకర్ అన్ని చిత్రాలకు మాటలు రాసిన శ్రీరామకృష్ణ, రజనీకాంత్ దర్బార్ చిత్రానికి చివరిగా మాటలు అందించారు. ఆయన పార్థివ దేహానికి మంగళవారం ఉదయం సాలిగ్రామంలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుమారుడు గౌతం తెలిపారు.